SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ శనివారం 26—12—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సం॥ 57 సంచిక 262 6 పుటలు 12 పైసలు

ఆంధ్రపత్రిక
సారస్వతానుబంధంలో
గణదేవత
చదువుతున్నారా?

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

పార్లమెంటు రద్దుకు ప్రధానిఇచ్చే సలహానురాష్ట్రపతిపాటించరాదు

జనసంఘం అధ్యక్షుని ప్రకటన

మధ్యంతర ఎన్నికల పతిపాదన ఆమోదానికి లోక్‌సభ ప్రత్యేక సమావేశం: కృపలాని సూచన

భిల్వారా, డిసెంబర్ 25: కేంద్రంలో మైనారిటీ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పార్లమెంటు రద్దు చేయాలనే ఎలాగో యిచ్చినట్లయితే ఆ సలహాను రాష్ట్రపతి ఆమోదించరాదని భారతీయ జనసంఘ్ అధ్యక్షుడు అటల్ బిహారీ వాజ్‌పేయీ అన్నారు.

రాజస్థాన్ జనసంఘం వార్షిక మహాసభలో శ్రీ వాజ్‌పేయీ నిన్న రాత్రి ప్రసంగిస్తూ, లోక్‌సభను రద్దు చేయాలనే తీర్మానం లోక్‌సభలో ఆమోదింపబడవలసి ఉంటుందని రాష్ట్రపతి ప్రధానికి స్పష్టం చేయాలని కూడా సూచించారు.

లోక్‌సభ ఎప్పుడు రద్దు అవుతుందో ఎప్పుడు మధ్యంతర ఎన్నికలు జరుగుతాయో ఎవరూ చెప్పలేరు. కాంగ్రెస్‌లో చీలిక వచ్చిన తరువాత లోక్‌సభలో ప్రధానికి మెజారిటీ పోయింది. ప్రధాని రాజీనామా చేసి, ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు రాష్ట్రపతి ప్రయత్నం చేసి ఉంటే బాగుండేది. పదవికి రాజీనామా చేయటానికి బదులు మధ్యంతర ఎన్నికలు జరిపించటానికి ప్రధాని కృషిచేస్తున్నారు. తమకు యిష్టం వచ్చినప్పుడు పార్లమెంటును ప్రధాని రద్దు చేయించ గలిగి పక్షంలో మైనారిటిని మెజారిటీగా మార్చవచ్చును ని తమ ప్రసంగంలో శ్రీ వాజపాయ్ వివరించారు.

లోక్‌సభలో కొత్త కాంగ్రెసుకు 220 మంది సభ్యులున్నారు. లోక్‌సభలో ఒక తీర్మానం గెలవాలంటే 250 ఓట్లు కావాలి. కొత్త కాంగ్రెస్‌లో కూడా చాలా మంది మధ్యంతర ఎన్నికలు జరుగాలనే తీర్మానానికి అనుకూలంగా వోటు చేయక పోవచ్చు అని జనసంఘం అధ్యక్షుడు అన్నారు.

దేశంలో ప్రస్తుత రాజకీయ వాతావరణం తమ పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు శ్రీమతి గాంధి భావిస్తూ ఉండవచ్చు. కాని 85 మంది లోక్‌సభ సభ్యులున్న ఉత్తరప్రదేశ్‌లో ఉంటే వల తమపార్టీకి ఎదురైన పెద్ద పరాజయాన్ని ప్రధాని మర్చిపోరాదు. బీహార్‌లో కూడా కొత్త కాంగ్రెసు పరాజయం పొందింది అని శ్రీ వాజ్‌పేయీ పేర్కొన్నారు.

మధ్యంతర ఎన్నికలకు జనసంఘం సిద్ధంగా ఉంది. అయితే ఇందిరాగాంధి ప్రభుత్వం లోగడ చేసిన పనులకు ప్రజలు శ్రీమతి గాంధిని విమరణ అడగాలని మాత్రమే తమ పార్టీ కోరుతున్నదని జనసంఘం నాయకుడు అన్నారు.

ప్రధాని నియంతృత్వ వైఖరి

ప్రధానిని జనసంఘం అధ్యక్షుడు నిశితంగా విమర్శిస్తూ ఆవిడ నియంతృత్వ వైఖరిని అవలంబిస్తున్నారని అన్నారు. ఆవిడ కోరిన వ్యక్తి రాష్ట్రపతిగా నిలబెట్టటానికి ఆవిడ పార్టీవారు అంగీకరించక పోవటంతో పార్టీ నుండి శ్రీమతి గాంధి విడిపోయారు. మాజీ సంస్థానాధీశుల హక్కులు, భరణాల రద్దు బిల్లును పార్లమెంటు ఆమోదించ పోవడంలో

మిగతా 5 వ పేజీలో

మధ్యంతర ఎన్నికలు తగవు

తమిళనాడు ముఖ్యమంత్రి అభిప్రాయం

మధురై, డిసెంబరు 25: లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరిపి, రాష్ట్ర శాసన సభలకు 1972 లో మధ్యంతర ఎన్నికలు జరిపి నట్లయితే, పరిపాలన సమర్థత దెబ్బతింటుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి నేడు ఇక్కడ వ్యాఖ్యానించారు.

మధ్యంతర ఎన్నికలు అనవసరమయ్యేట్లుగా శ్రీమతి గాంధి ప్రభుత్వం బలహీనపడిన సూచన లేవీ కనిపించలేదని ఆయన పత్రికా విలేకరులకు తెల్పారు.

రాజభరణాల రద్దు ఉత్తర్వుపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పురస్కరించుకుని మద్రాసులో విస్తృతంగా జరిపించాల్సిన ఆలోచన తీసుకునేటానికి వచ్చి ఉండవచ్చునని కూడా ఆయన అన్నారు.

భాషా సమస్య

రాష్ట్రంలో బోధన భాష విషయమై జనసంఘం చేసే సిఫార్సులను వచ్చే సంవత్సరం మధ్యనుంచి అమలు చేయవచ్చునని శ్రీ కరుణానిధి తెల్పారు.

ఆ సిఫార్సులను సంవత్సరం మధ్యలో అమలు చేయడం సాధ్యం కాదని ఆయన అన్నారు. వివిధ జనసంఘంలో ఉండే సభ్యుల పేర్లను, తాను మద్రాసుకు తిరిగి వెళ్లినతరువాత, విద్యామంత్రిని సంప్రదించి, ప్రకటించడం జరుగుతుందని శ్రీ కరుణానిధి అన్నారు.

నివేదిక సంపూర్ణ వేయడానికి ప్రభుత్వం ఇప్పుడు అంగీకరించినందున విద్యార్థుల ఆందోళన చెందవలసిన పనిలేదనీ, ఆ సంఘం సిఫార్సులపై ప్రభుత్వం తీసుకునేనిర్ణయాలు నిష్పక్షపాతంగా ఉంటాయనీ ఆయనఅన్నారు.

పైప్ లైన్ కారణం

రాష్ట్రంలో పైప్ లైన్ ఫ్యాక్టరీకి పైపే రంగంలో ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని శ్రీ కరుణానిధి తెల్పారు.

కొన్ని లోక్‌సభ స్థానాలకే జనసంఘం పోటీ

పార్టీ నాయకుల అభిప్రాయం

పూనా, డిసంబరు 25: మధ్యంతర ఎన్నికలు జరిగితే 50 శాతంకు మించి విజయావకాశాలుగల పార్లమెంటరీ స్థానాలకే జనసంఘం పోటీ చేయగలదని, యిక్కడ తెలియచ్చింది.

మహారాష్ట్ర జనసంఘం 16వ మహాసభకు హాజరు కావడానికి యిక్కడకు వచ్చిన నాయకులు, స్థానాలవారీ ప్రాతిపదికపై యితర రాష్ట్రాలతో సర్దుబాట్లుకుదుర్చుకోవాలని నిర్ణయించినట్లు కూడా తెలియచ్చింది.

అవసరం వస్తే ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడగలిగేటంతటి శక్తి మంతంగా ఈ సంయుక్త పక్షం వుండాలన్నదే వారి లక్ష్యం.

ఆకస్మాత్తుగా ఎన్నికలు జరిగినట్లయితే ఒంటర్గా అవినీతికర పద్ధతులతో లొంగదీసుకొనడానికి తగిన వ్యవధి వుండదుగనుక ఆవాంఛనీయమైన పద్ధతులు తొలగిపోతాయని అంటూ జన సంఘం నాయకులు మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశం పట్ల హర్షం వెలిబుచ్చారు.

జన సంఘం పూర్తి సంసిద్ధతతో వున్నదని, ఒక నాయకుడు చెప్పారు.

సంస్థా కాంగ్రెసు ప్రతిష్ఠ పునరుద్ధరణకు కార్యక్రమం

పార్టీ అధ్యక్షునకు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 25: సంస్థాకాంగ్రెస్ ప్రతిష్ఠను పెరుగువరచి, అది అభివృద్ధి నిరోధక పార్టీ అన్న ఆరోపణను ప్రతిఘటించేందుకు మూడు అంశాలతో కూడిన ఒక కార్యక్రమాన్ని సూచిస్తూ సంస్థా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ పి. వెంకటసుబ్బయ్య పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్పకు ఒక లేఖ వ్రాశారు.

సంస్థా కాంగ్రెసు సీనియర్ నాయకులు అధికారంకోసం ప్రాకులాడుతున్నారన్న భావాన్ని తొలగించేందుకు సముచితమైన చర్య తీసుకోవాలనీ, నాయకుల చిత్తశుద్ధి పట్ల ప్రజలకు విశ్వాసం కలిగించాలని శ్రీ వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి చేశారు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఇటీవల పర్యటించి వచ్చిన శ్రీ వెంకటసుబ్బయ్య తమ పర్యటనానుభవాలను, తాము జరిపిన చర్చల స్వభావాన్ని శ్రీ నిజలింగప్పకు తెలియజేశారు.

కాంగ్రెసు పార్టీకి చెందిన కొన్ని మచ్చుకి అభ్యుదయ విధానాలను, గతంలో వ్యతిరేకిస్తూ వచ్చిన పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లు లేదా పొత్తు కుదుర్చుకోవాలని సంస్థా కాంగ్రెస్ చేసుకున్న నిర్ణయాన్ని, పార్టీ ప్రత్యర్థులు తమ ఆరోపణకు నిదర్శనంగా పేర్కొంటున్నారని, సంస్థా కాంగ్రెసుకు తాను ప్రవచిస్తున్న సోషలిజంలో చిత్తశుద్ధిలేదని అంటున్నారనీ కూడా శ్రీ వెంకటసుబ్బయ్య తమ లేఖలో తెల్పారు.

మన వృద్ధ నాయకులు కొందరు యథాస్థితిని పరిరక్షించాలని తలపెట్టి, సోషలిజంను సాధించేందుకు విప్లవాత్మకమైన చర్యలేవీ తీసుకోవడం లేదని తమ పర్యటన సందర్భంగా తాము కలుసుకున్న కొందరు వ్యక్తులు అన్నారనీ, ఏదో విధంగా అధికారం చేజిక్కించుకోవాలని కొంతమంది నాయకులకు కల కోరికయే ఎన్నికల పొత్తు విషయమై సంస్థా కాంగ్రెసు చేసుకున్న నిర్ణయానికి కారణమని వారు వాదించారనీ ప్రధాన కార్యదర్శి తెల్పారు.

అనీ భక్త కాంగ్రెసు పార్టీకి చెందిన సమాచత, సామ్యవాద కార్యక్రమాలకు తాము కట్టుబడి ఉన్నట్లు సంస్థా కాంగ్రెసు నిర్వర్తిస్తూ ప్రకటించాలని శ్రీ వెంకటసుబ్బయ్య కోరారు. రాజభరణాలు, ప్రత్యేక హక్కులు రద్దు వంటి ఈ కార్యక్రమాలు విషయంలో పార్టీ అధ్యక్షుల గూర్చి ఎలాంటి సందేహాలకు, అపోహలకు ఆస్కారం ఉండరాదని కూడా ఆయన తెల్పారు.

స్వార్థపరుల దోపిడిని అంతమొందించేందుకు, సమ్యత్పత్తిని అభివృద్ధి పరచేందుకు, ఉపాధి అవకాశాలను వృద్ధిపరచేందుకు, మతం, కులం ప్రాతిపదికగా గల అసమానత్వాలను అంతమొందించేందుకు క్షతమిత్తమైన కార్యక్రమాలను సూచిస్తూ విస్పష్టమైన ప్రణాళికను రూపొందించాలని కూడా ఆయనకోరారు.

—:o:—

కొట్టాయం, డిసెంబరు 25: వైకాం సమీపంలో వెంబనకరి అనే గ్రామంలో ఒక వ్యక్తికి ఇద్దరు భార్యలవలన కలిగిన సంతానం మధ్య నిన్న ఉదయం కొట్లాట సంభవించి, ఆ కొట్లాటలో ఒక వ్యక్తి మరణించాడు. ఆరుగురు గాయపడ్డారు. కుటుంబం ఆస్తికి సంబంధించిన ఈ తగాదా సంభవించినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని ఆస్పత్రిలోచేర్చారు.

కలకత్తాలో సైలర్ల సమ్మె కొనసాగింపు

ఎయిర్‌లైన్స్ పెట్టిన గడువులోగా ఎవరూ పనిలోకి రావడం లేదు

కలకత్తా, డిసెంబరు 25: సైలర్లు ఏప్రిలోకి తిరిగి రావటానికి నిర్వాహకవర్గం వారు పెట్టిన గడువు నేటి సాయంత్రం కాబోవు ఐదు గంటలకు కలకత్తా సైలర్లలో ఎవరూ పనులలోకి రాకపోతే ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధి తెలియ జేశారు.

కలకత్తా స్థానరుగాగల 130 సైలర్లు వున్నారని ఆయన అన్నారు.

భారత రవాణా కార్మిక సంఘం హెచ్చరిక

బొంబాయి, డిసెంబర్ 25: సోమవారం మధ్యాహ్నంలోగా భారత వాణిజ్య సైలర్ల సంఘం వారితో గౌరవప్రదమైన ఒప్పందం చేసుకోకపోతే విమానాశ్రయాలు, దేశంలోని ప్రధాన రేవుపట్టణాలు, రేవులలోనిపిబ్బందికిపని దేశవ్యాప్తంగా నమ్మమ జరుపగలరని భారత రవాణా కార్మికుల సమన్వయ సంఘం వారు నేడు ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థకు హెచ్చరించారు.

సమన్వయసంఘం సమావేశం నిన్న జరిగింది. ఎటువంటి ఆర్థికపరమైన కోర్కెలు లేకుండా కేవలం సిబ్బంది, ప్రయాణికుల భద్రత కోసరం జరుపుతున్న సైలర్ల ఆందోళనను సమ్మెకు తమ బలపర్చాలని యీ సంఘం నిర్ణయించింది.

ఇండియన్ ఎయిర్ లైన్స్ అధ్యక్షుడు తన మెండి పట్టుదలను విడనాడి సైలర్లను సస్పెండు చేయటంతో సహోదరులపై గైకొన్న చర్యలను ఉపసంహరించేటట్లు ప్రభుత్వం ఆయనకు ఆదేశాలు యివ్వాలని తద్వారా పౌర విమానయాన పరిశ్రమలో సహృద్భావాన్ని కలుగజేయాలని వీరు కోరారు.

రామ్ సుభాగ్‌సింగ్ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: సైలర్ల సమ్మె కొనసాగటానికి ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ కేంద్ర ప్రభుత్వం బాధ్యతని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు డా. రామ్ సుభాగ్‌సింగ్ నిన్న విమర్శించారు.

ఢిల్లీ రేవుల సమావేశంలో డా. సింగ్ ప్రసంగిస్తూ సైలర్ల సమ్మె వలన ప్రభుత్వానికి ఇప్పటికే నాలుగు కోట్ల రూపాయల నష్టం కలిగిందని అన్నారు.

—:o:—

పార్లమెంట్ రద్దుకు గోపాలన్ వైముఖ్యం

మద్రాసు, డిసెంబర్ 25: దేశంలో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడితేనే రాష్ట్రపతిని పార్లమెంటు రద్దు చేయమని కోరే పక్షం ప్రధానమంత్రికి వుంటుంది గాని లోక్‌సభలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం రాజ్యాంగంలో అటువంటి సంక్షోభం యేమీలేదు అని ఆయన పి. టి. ఐ. విలేకరులతో అన్నారు.

తమ పార్టీకి మధ్యంతర ఎన్నికల విషయంలో అనిపిచ్చిన రాకపోయినా పెద్దపట్టింపు లేదు. కాని అధికార పక్షం యొక్క స్వార్థ ప్రయోజనాల నిమిత్తం వారు చేసే ఇష్టానిష్టాల తీర్పుపై పార్లమెంటు రద్దు చేయబడితే అంటే మాత్రం యిక ప్రజాస్వామ్యానికి దేశంలో మరో గడలేకుండేట్లవని ఆయన అన్నారు.

రాజ్యాంగ రీత్యా ప్రధానికి పార్లమెంటు రద్దు చేయమని కోరే పక్కు వున్నదని ఆయన అంగీకరించారు. కాని ప్రధాన ప్రభుత్వం మైనారిటీ ప్రభుత్వం అయితే ఒకటిమిని పొందితే అప్పటి పరిస్థితులు వేరు అని శ్రీ గోపాలన్ అన్నారు.

ఇప్పుడు పార్లమెంటును యెందుకు రద్దు చేయాలి అన్న ప్రశ్న వుదయిస్తుంది అంటూ శ్రీ గోపాలన్ మధ్యంతర ఎన్నికలు వస్తే అందుకు తమ పార్టీ సిద్ధమే అన్నారు. ఎస్. ఎస్. పి. ముప్పుగు ఇతర పార్టీలతో కలుపుటమే గాక తమ పార్టీ కొంత మంది ఇండిపెండెంట్‌లను కూడా బలపర్చగలదని ఆయన అన్నారు.

—:o:—

29న ప్రతిపక్ష నాయకుల సమావేశం

రామ్‌సుభాగ్‌సింగ్ ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 25: మధ్యంతర ఎన్నికలురాగల అవకాశాలు నేపథ్యంలో దేశం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించడానికి ప్రతిపక్షాల సమావేశాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ ఈ నెల 29వ తేదీన సమావేశం ఏర్పాటు చేశారు.

మాస్కో, డిసెంబర్ 25: లెనిన్‌గ్రాడ్ నివాసం పెల్లింపు కేసులో నిందితులయిన 11 మందిలో ఇద్దరిని కాల్చివేయవలసిందిగా న్యాయస్థానంవారు గత రాత్రి ఉత్తర్వులో పట్లు పత్రికా సంస్థలద్వారా తెలిసింది.

ఆయన చెప్పారు.

సరిహద్దు సమస్యపై రాష్ట్రంలో దమ్ము ర్నన్యకాండను గురించి ప్రస్తావిస్తూ, ప్రజలు ఒక్కుమ్మడిగా మాపే ప్రతిఘటన, దమ్ము ర్నన్యం అణచివేతకు ఎంతో తోడ్పడగలదని, ఆయన పేర్కొన్నారు.

రష్యా విమానం మళ్లింపు యత్నం

ఇద్దరు యూదులకు మరణ శిక్ష; 9 మందికి ఖైదు

మాస్కో, డిసెంబరు 24: సోవియెట్ విమానాన్ని బలవంతంగా మళ్లించడానికి ప్రయత్నించారన్న ఆరోపణపై లెనిన్ గ్రాడ్‌లో విచారించబడిన 11 మందిలో ప్రధాన ప్రతివాదులైన వర్క్‌సిమిట్స్, ఎడ్వర్డ్‌కుజ్నెట్సోవ్‌లకు మరణశిక్ష విధించబడిందని, టాస్ వార్తా సంస్థ నిన్న రాత్రి ప్రకటించింది.

తాము నేరంచేసినట్లు ఆ 11 మంది అంగీకరించారని టాస్ తెలియజేసింది.

విమానాన్ని బలవంతంగా మళ్లించడానికి ప్రయత్నం జరిగిందని, సోవియెట్ అధికార వార్తా సంస్థ తెలపడం ఇదే తొలిసారి. గత జూన్‌లో జరిగిన ఈ ప్రయత్నం భగ్నం చేయబడింది. నిందితులలో సిమిట్స్, కుజ్నెట్సోవ్‌లతోసహా పెక్కుమందియూదులున్నారు.

సోవియెట్ యూదులను ఇజ్రాయిల్ వెళ్లడానికి అనుమతించవలసిందిగా సోవియెట్ అధికారులను కోరవలసిందని విజ్ఞప్తిచేస్తూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు వ్రాయబడిన లేఖపై సంతకం చేసిన వారిలో ఈ నిందితులలోని ఆరుగురు కూడా వున్నారు.

సోవియెట్ శిక్షాస్మృతిలోని 64వ అధికరణం క్రింద మిగతా తొమ్మిదిమంది నిందితులకు నాలుగునుంచి 15 సంవత్సరాలు జైలు శిక్ష విధించబడిందని, ఈ అధికరణం దేశద్రోహనేరానికు సంబంధించిందని, అభియోక్తవర్గాలవారు తెలిపారు.

శిక్ష విధింపబడినవారు ఏడురోజులలోగా సోవియెట్ సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చునని టాస్ తెలిపింది. సుప్రీం సోవియెట్ నుంచి క్షమాభిక్షను కూడా వారు కోరవచ్చునని టాస్ పేర్కొన్నది.

మధ్యంతర ఎన్నికల సమస్య

ఈ 29న కేంద్ర మంత్రివర్గ పరిశీలన

బెంగుళూరు, డిసెంబరు 25: పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికలు జరిపించే విషయం పరిశీలించడానికి డిసెంబరు 28వ తేదీన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయబడిందని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేడు ఇక్కడ తెల్పారు.

పార్లమెంటుకు మాత్రమే ఎన్నికలు జరిపించాలని ఇప్పుడు భావిస్తున్నా, శాసన సభల ఎన్నికలకు కూడా కొన్ని రాష్ట్రాలలో పరిస్థితులు పరిపక్వమైన స్థితిలో ఉంటే, ఆ విషయాన్ని సైతం పరిశీలించడం జరుగుతుందని ఆయన పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

ఆంధ్రతీరంలో ఖచ్చితంగా చమురు దొరికే అవకాశం

బందరులో శ్రీ ఇ. వి. రమణ వివరణ

(స్వకీయ విలేఖరి)

బందరు, డిసెంబరు 25: తుని నుంచి ఒంగోలు వరకు గల తీర ప్రాంతం పొడవునా చమురు రాతి పొరలు విశేషంగా ఉన్నందున ఆంధ్రలో చమురు ఖచ్చితంగా అభించగలదన్న ఆశాభావాన్ని భారత చమురు, సహజ వాయువుల సంస్థ సీనియర్ భూతత్వ పరిశోధకుడు స్థానికంగా మకాం చేసివున్న భూప్రకంపనల సర్వే విభాగం ప్రధానాధికారి శ్రీ ఇ. వి. రమణ ఇక్కడ వ్యక్తం చేశారు.

తీరంలో చమురు దొరకడానికి అవసరమయిన అనుకూల పరిస్థితులన్నీ ఉన్నాయని, లోతుగా త్రవ్వకాలు మాత్రం జరపవలసి ఉన్నదని ఆయన చెప్పారు. ఆంధ్ర కోస్తాలో 6 వేల నుంచి 10 వేల అడుగుల లోతులో చమురు దొరికే అవకాశం ఉన్నదన్నారు. గుజరాత్‌లో 10 వేల అడుగుల లోతున పంజాబ్‌లో 20 వేల అడుగులలోతున చమురు దొరికినదని ఆయన చెప్పారు. చమురు సాధారణంగా సముద్ర తీర ప్రాంతంలో భూమిలోపల చమురు రాతి పొరల్లో ఉంటుందని ఆయన అన్నారు. ప్రస్తుతం తమ బృందం గుడివాడ వద్ద పరిశోధనలు జరుపుతున్నదన్నారు. ఇక్కడకు సమీపంలోని రామరాజుపాలెంలో బయల్పడిన వాయువు చమురు వాయువేనని తేలవచ్చన్నారు. విదేశీ నిపుణులు విశాఖ నుంచి మద్రాసు వరకు సముద్రంలో చమురు గురించి కొంత సర్వే జరిపితే అయితే పూర్తిగా జరగలేదని ఆయన చెప్పారు.

మన దేశంలో సాలుకు 100 లక్షలటన్నుల చమురు ఉత్పత్తి అవుతోందని కాగా మన అవసరాలకు 150 లక్షల నుంచి 200 లక్షల టన్నుల వరకు చమురు కావాలని ఆయన అన్నారు.

స్థానిక రోటరీ క్లబ్ సమావేశంలో శ్రీ రమణ నిన్న సాయంకాలం ప్రసంగించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ తాడేల్లి బసవయ్య సభకు అధ్యక్షత వహించారు.

నేటి పరిస్థితిలో మానవాళికి ఆశాజ్యోతి క్రిస్మస్ పండుగే

—పోప్ సందేశం

వాటికన్‌సిటీ, డిసెంబరు 26: 'క్రిస్మస్; సర్వదినోత్సవపు ఆశ అనేది లేక పోతే తాము యీ ప్రపంచం పట్ల నిరాశావాదాన్ని మాత్రమే ప్రచరించి ఉండేవారమని పోప్‌పాల్ శనివారం రాత్రి క్రిస్మస్ సందేశంలో పేర్కొన్నారు.

గత అర్ధరాత్రి ప్రార్థనలలో వేలాది ప్రజలకు దర్శనమిచ్చిన పోప్ పాల్ ప్రపంచ నిలువలపై తాము అంచనా కట్టి తీర్పు చెప్పవలసిన వారమని క్రిస్మస్ అనే ఆశావేశం లేకపోతే యీ ప్రపంచం గురించి నిరాశావాదాన్ని వ్యక్తం చేసే వుండేవారమని అన్నారు.

మనం క్రిస్మస్ అనే పండుగ లేక పోయినట్లయితే నిరాశా నిస్పృహలు పెచ్చు మేరుకు పోయిన గుడ్డివారమై పోయి తగాపడ్డ వారమై పోయి "యీ ప్రపంచం ఎక్కడికి పోతున్నది? జీవితపు నిలువలు ఏమిటి అనే సందేహ సమస్యలమై పోయేవారము అని పోప్‌పాల్ అన్నారు.

అయితే క్రిస్మస్ పండుగలో ఆశ ఆనందం మాసవాళిలో చిగురిస్తాయి. క్రిస్మస్ మూలపుని భవిష్యత్తులో కొత్త కళను ప్రసరించే జ్యోతి అని పోప్‌పాల్ సందేశమిచ్చారు.

ఈ ప్రార్థనలకు క్రిస్మస్ వేడుకలకు వాటికన్‌లోని దర్శకులందరూ హాజరైనారు. వారంతా రంగు రంగుల దుస్తులలో వచ్చి వేడుకలలో పాల్గొన్నారు.

క్రిస్మస్ యొక్క అత్యున్నతమైన ప్రాముఖ్యతను పోప్‌పాల్ నొక్కి వక్కాణించారు.

'బిడ్డలారా! భయము చెందకుడు. మేము మీకొడకు గొప్ప ఆనందదాయకమైన సువార్తను తెచ్చినాము అన్న మీకు ప్రభువు మాటలే మనకు ఆశాజ్యోతులని పోప్ అన్నారు.

బిటిషురాణి క్రిస్మస్ సందేశం

ప్రపంచ శాంతి, సర్వమానవ ప్రేమ అనే నాటి వ్యాప్తికి పాటుపడమని బ్రిటిష్ రాణి ఎలిజబెత్ నేడు క్రిస్మస్ సందర్భంగా కామన్వెల్త్ దేశాలకు సందేశమిస్తూ విజ్ఞప్తి చేశారు.

"సాధారణంగా కామన్వెల్త్ దేశాలు నుంచి ఏదేనా చెడ్డవార్త విన్నప్పుడే సంతాపం విని పిస్తూ ఉంటుంది. కాని సంతోష సమయంలో కూడా కామన్వెల్త్ దేశాలు కలుసుకోడం అవసరం. క్రిస్మస్ కుటుంబ వేడుక అన్నివిషయం మనము పాటా జ్ఞాపకంవస్తుంది. కామన్వెల్త్ దేశాలు ఒకదానిగురించి ఒకటి పట్టించుకోడమే క్రిస్మస్ వాడు యీనా సందేశం;; అని ఎలిజబెత్ రాణి పేర్కొన్నది.

పార్లమెంట్ కుమహాజన్ నివేదిక

హనుమంతయ్య సమర్థన

అసాధారణ పరిస్థితికి అసాధారణపరిష్కారం అవసరమని కేంద్రమంత్రి వ్యాఖ్య

బెంగుళూరు, డిసంబరు 25: మైసూరు—మహారాష్ట్ర, మైసూరు—కేరళ సరిహద్దు వివాదాలకు సంబంధించి అసాధారణమైన పరిస్థితి ఏర్పడినందువల్ల మహాజన సంఘం నివేదికను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు నివేదించవలసి వచ్చిందని, కేంద్రన్యాయశాఖ మంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేడిక్కడ చెప్పారు.

పత్రికా విలేకరుల సమావేశంలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ఈ సమస్యతో అన్ని పార్టీలకు ప్రమేయం ఏర్పడిందని, కేంద్రమంత్రి వర్గంలో సైతం అభిప్రాయభేదాలున్నవని, కేంద్రమంత్రి తెలిపారు.

ప్రధాని పార్లమెంటులో తమ స్వంత పార్టీ సభ్యులకే వోటింగ్ హక్కు నిచ్చి అసాధారణ మార్గం అవలంబించారని ఆయన అన్నారు.

పంజాబ్ విభజన పై షా సంఘం నివేదిక విషయంలో కేంద్రం యిలాంటి చర్య ఎందుకు గైకొన లేదని ఒక విలేకరి అడుగగా అసాధారణమైన పరిస్థితికి, అసాధారణమైన నివారణోపాయం అవసరమైందని, శ్రీ హనుమంతయ్య జవాబిచ్చారు.

నివేదికను పార్లమెంటుకు నివేదించినంత మాత్రాన మధ్యంతర ఎన్నికలంటూ జరిగితే ప్రభుత్వం తనంత తానుగా ఒక నిర్ణయానికి రాజాలదని అర్థంకాదని, కేంద్రమంత్రి అన్నారు.

మైసూరుకు వ్యతిరేకంగా ప్రభుత్వం యింతవరకు ఎలాంటి నిర్ణయం చేయలేదని ఆయన గొక్కిచెప్పారు. పరిష్కారం కనుగొనడానికి తర్వాత ప్రయత్నిస్తామని ఆయన అన్నారు.

నివేదికను పార్లమెంటులో ప్రవేశ పెట్టినప్పుడు ఆయన న్యూఢిల్లీలో లేక పోవడం గురించి స్థానిక సంస్థా కాంగ్రెస్ నాయకుల వివరాలను గురించి ప్రస్తావిస్తూ, వివేదికను ఉభయ సభల్లో ప్రవేశ పెట్టడం మాత్రమే జరుగుతుందని తనకు ముందే తెలిసిందని అందువల్ల తాను ఉనికి అవసరంలేదని, ఆయన చెప్పారు.

సరిహద్దు సమస్యపై రాష్ట్రంలో దమ్ము ర్నన్యకాండను గురించి ప్రస్తావిస్తూ, ప్రజలు ఒక్కుమ్మడిగా మాపే ప్రతిఘటన, దమ్ము ర్నన్యం అణచివేతకు ఎంతో తోడ్పడగలదని, ఆయన పేర్కొన్నారు.

నాబంగారు తల్లి జ్యోతి నన్ను ఆట తుపాకీతో కాల్చింది
నేను నాపాప ఒడిలో పడిపోయాను. ఈ ఆట పాపకు
చాలా నచ్చింది. అది జరిగిన కథ
తాముడు
డిసెంబర్
31
ఉదయం ఆటతో ప్రారంభం!
రాజయ్య, దువ్వేల కంబైన్స్
ధ్రోహి
బహుశా: దీ రామానాయుడు
పర్యవేక్షణ: భాస్కరయ్య
నవయుగ

చైర్మన్ ప్రసంగము:

ది కె.సి.పి. లిమిటెడ్

1970 డిశంబరు 23 వ తేదీనాడు జరిగిన 29 వ వార్షిక జనరల్ బాడీ సమావేశంలో చైర్మన్ శ్రీ వి. ఎం. లాలు చేసిన ప్రసంగము—

లేడీస్ అండ్ జంటిల్‌మెన్,

మీ కంపెనీయొక్క 29 వ జనరల్ బాడీ సమావేశానికి మీకు స్వాగతం ఇస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నాను. డైరెక్టర్ల రిపోర్టు, 1970 జూన్ 30వ తేదీ అంతమైన సంవత్సరం తాలూకు ఆడిట్ చేయబడిన అకౌంట్లు మీ దస్తాలలో కొంతసేపుగా వున్నాయి. మీ అనుమతితో వీటి పఠనాన్ని విడిచిపెట్టి, అనుమంచాను.

వర్కింగ్ ఫలితాలు;

అప్రోప్రియేషన్ ఖాతా

ఇటువంటి సమాజిక సమస్యలు తలెత్తున్న ఖర్చు కారణంతో పోలిస్తే, నిరుత్తర పనులు లాభకరంగా జరిగాయని మీరంతా నాతో ఏకీభవిస్తారని భావించుకొంటున్నాను.

పై పద్దుల కార్యక్రమాలు

ఆర్థిక పరిస్థితి అదివున్నంగా వున్నప్పటికీ, పెట్టుబడి పథకాల విషయంలో పనులు క్రమబద్ధం నెమ్మదిగా జరిపించ బడుతున్నాయి.

పెట్టుబడుల క్షీణతా రేటు

పెట్టుబడుల మార్కెట్టు ప్రతికూలంగా మారుతూ ప్రవర్తిస్తున్నది. ఆమెరికాలోని కొన్ని సమాజాలు వలన, మనమ్మ పెట్టుబడిదారులు పెట్టుబడులకు కొన్ని అడ్డంకులు సంపాయించ తరంగా జరుగుతాయని భావిస్తున్నాము.

పెట్టుబడులకు లక్ష్య టన్నుల చొప్పున ఉత్పత్తి చేయగల సిమెంటు ఫ్యాక్టరీ స్థాపన సాధ్యాసాధ్యాలను గురించి వర్క్ చేసేందుకు మైనింగ్ ప్రభుత్వం వలన అభ్యనుజ్ఞ లభించింది. ఆ ప్రాజెక్టు నిజా బహిర్గతం అయితే మన్నుకు పెట్టిలో కలిసి పనిచేస్తుంది. ఆ ప్రాజెక్టును గురించి ముందుకు పోతాము.

పరిశ్రమల పరిస్థితి

జరిగిన సంవత్సరంలో పారిశ్రామిక పరిస్థితిలో పెద్ద మెరుగు ఏమీ కన్పించలేదు. స్పష్టంగా వున్న ప్రాధమ్యత ఉపయోగంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తే అన్ని ఆటంకాలు తొలగిపోగలవు. ప్రస్తుతం ఆ ప్రాధమ్యతను నిర్లక్ష్యం చేయ బడుతున్నది.

అత్యధిక ప్రాధమ్యత ఇవ్వవలసిన సమస్యలు రెండు వున్నాయి. మొదటిది—జనాభా పెరుగుదల, పెద్ద కుటుంబాలాన్ని యుద్ధప్రాతిపదికపై నియంత్రణలోనికి తీసుకురావడం మన ప్రణాళికల ముఖ్యమైన లక్ష్యాలలో ఒకటి. ఆ లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక వనరులు అవసరమైనంత మేరకు కేటాయించ బడుతున్నాయి. రెండవది—ఆర్థిక కొరత. ఈ కొరతతో సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ జరిగిన పక్షాన ఆర్థిక పరిస్థితి మెరుగుపడగలదు. ఆర్థిక నిర్వహణ అనేది ఆర్థిక పరిస్థితి మెరుగుపడడానికి ఎన్నో రెట్లు ఉపకరిస్తుంది. దీనితో మనకు మన చరిత్రలో పూర్వం ఎప్పుడూ లేనంతటి ఎక్కువ ఉత్పత్తి నిష్పత్తి ఏర్పడుతుంది.

దక్షిణదేశంలో అన్ని ప్రాంతాల పరిస్థితి ఇట్లాగే వుంది. దీర్ఘకాలం నిర్వహించినట్లయితే చెడిపోయే దినుసు సంబంధిత అని ఎవ్వరూ మరిచిపోకూడదు. తగిన ద్రవ్యం సమకూరినా అంత అరిత కాలం ఉత్పత్తి నిల్వజేసుకోడం సాధ్యమైన పనికాదు. ఇందుకు వాడకాన్ని పెంచడం ఒక్కటే పరిష్కారం. కంట్రోలు చేసి, ధర తగ్గించడం వల్లనే అది సాధ్యం. ఆ ధర తగ్గించడం అన్నది జాతీకరంగా వున్న దుస్థితాంగావున్న ఎకానామీ మంజూరిని తగ్గించివున్నప్పుడే సాధ్యం అవుతుంది. అప్పుడు ఇప్పటికంటే ఎంతో బాగా పరుగు పరిశ్రమ హామీకట్టు చేయగల్గుతుంది. మనదేశం ఆర్థిక వ్యవస్థలో ఇదే కాక విదారకరమైన లోకవిరుద్ధంగా కన్పిస్తుంది. ఒక పరుగు లేశంలో స్వేచ్ఛగా లభ్యత అవుతూ వుండగా, కొన్ని రాష్ట్రాలలో అనమరంగా వాడకం దారు దానికి ఎక్కువగా పెట్టుబడిని పెట్టుతూ చేయ బడుతూ వుంది.

పి మెంటు

పిమెంటును గురించి మన పారిశ్రామికవేత్తల మార్కెటింగ్ కార్యకలాపం మన పిమెంటు అమ్మకాలను అధికం చేయడం జరుగుతుంది అయినట్లు విధాలు గమనించి వుంటారు. ఎగుమతి సంబంధమైన జనరుకూల్యాలు అంటూ అక్కడ వున్నా, మార్కెట్టులో మనవంతు సరసమైన వాటాకోసం ఇంకా పోరాటం సాగుతూనే వున్నాము.

భారీ ఇంజనీరింగ్

నిరుడు కమీషన్ అయ్యే మెంబరోలు కార్మిక అశాంతి సంభవించింది, అది పట్టిగా పరిష్కరించబడి, రెండు నెలల తర్వాత తిరిగి కార్మికులు పనిలోకి వచ్చారు— ఈ మొదట్లోనే పనులూ మొదలైనవి పని నిలిపివేస్తున్నాము. ఆ పనుల యొక్క పరిణామాలు ఈ సంవత్సరం కన్పిస్తాయని నా భరుసం. ఈ సంవత్సరం పూర్తి ఉత్పత్తిని చేరుకోవడానికి అడ్డు వస్తున్న విషయాలు మరికొన్ని వున్నాయి. ఉక్కు మొదలైన ముడి పదార్థాలు, అవుకాలమైన పరిణామాలు సాధించగలిగి అర్థం కావడంలేదు. పెట్రోలియం మొదలైనవి గూడా అర్థం కావడం లేదు. వచ్చే సంవత్సరం కంపెనీ పరిస్థితి అంత ఉత్సాహం కలగా కన్పించడం లేదు. అయినా మీరా యూకూమాన్య పద్ధతులు, సిబ్బంది కరణాలు పరిణామైన స్థాయిలో పనిచేసేట్టు తమ కార్యకలాపాలు పని చేస్తారని, సాధ్యమైన స్థాయికి ఖర్చులు తగ్గించగలరని, మీరు ధైర్యంతో వుండవచ్చు.

సిబ్బంది అందరికీ, మన వినియోగదారులకు అందరికీ, మన బ్యాంకర్లకు అందరికీ, ఆర్థిక సహాయం సంస్థలకు, మరి మన మనం నిరుడు పొందిన సహాయం సహకారాలకు హృదయపూర్వకమైన కృతజ్ఞత తెలుపుతూ ముగిస్తాను.

[కంపెనీ యొక్క 29 వ వార్షిక జనరల్ బాడీ సమావేశం యొక్క ప్రారంభోపన్యాసం కాదు.]

గలదు.

కంపెనీ పద్దు సంవత్సరం పరిస్థితి

పంచ డార

పర్తమానం సీజన్‌లో మన ఫ్యాక్టరీకి పని శాంతపరకు నిరుటికన్నా ఎంతో ఉత్సాహంగా వుంది. అయితే 1 లక్షా 20 వేల బస్తాల స్టాకుతో మనకు ఈ సీజన్ ప్రారంభమైంది. క్రమ్తుతు నిడుతల పద్ధతిలోట్టి మూస్తే, ఈ స్టాకు నిడుతల కావడానికి ఎట్లూ లేదన్నా ఇంకో ఆరు నెలలు పడుతుంది. దీనితో మనకు మన చరిత్రలో పూర్వం ఎప్పుడూ లేనంతటి ఎక్కువ ఉత్పత్తి నిల్వ ఏర్పడుతుంది.

దక్షిణదేశంలో అన్ని ఫ్యాక్టరీల పరిస్థితి ఇట్లాగే వుంది. దీర్ఘకాలం నిల్వచేసివుంచితే చెడిపోయే దినుసు సంబంధమే అని ఎవ్వరూ మరిచిపోకూడదు. తగిన ద్రవ్యం సమకూరినా అంత అరిత కాలం ఉత్పత్తి నిల్వజేసుకోడం సాధ్యమైన పనికాదు. ఇందుకు వాడకాన్ని పెంచడం ఒక్కటే పరిష్కారం. కంట్రోలు చేసి, ధర తగ్గించడం వల్లనే అది సాధ్యం. ఆ ధర తగ్గించడం అన్నది జాతీకరంగా వున్న దుస్థితాంగావున్న ఎకానామీ మంజూరిని తగ్గించివున్నప్పుడే సాధ్యం అవుతుంది. అప్పుడు ఇప్పటికంటే ఎంతో బాగా పరుగు పరిశ్రమ హామీకట్టు చేయగల్గుతుంది. మనదేశం ఆర్థిక వ్యవస్థలో ఇదే కాక విదారకరమైన లోకవిరుద్ధంగా కన్పిస్తుంది. ఒక పరుగు లేశంలో స్వేచ్ఛగా లభ్యత అవుతూ వుండగా, కొన్ని రాష్ట్రాలలో అనమరంగా వాడకం దారు దానికి ఎక్కువగా పెట్టుబడిని పెట్టుతూ చేయ బడుతూ వుంది.

పి మెంటు

పిమెంటును గురించి మన పారిశ్రామికవేత్తల మార్కెటింగ్ కార్యకలాపం మన పిమెంటు అమ్మకాలను అధికం చేయడం జరుగుతుంది అయినట్లు విధాలు గమనించి వుంటారు. ఎగుమతి సంబంధమైన జనరుకూల్యాలు అంటూ అక్కడ వున్నా, మార్కెట్టులో మనవంతు సరసమైన వాటాకోసం ఇంకా పోరాటం సాగుతూనే వున్నాము.

భారీ ఇంజనీరింగ్

నిరుడు కమీషన్ అయ్యే మెంబరోలు కార్మిక అశాంతి సంభవించింది, అది పట్టిగా పరిష్కరించబడి, రెండు నెలల తర్వాత తిరిగి కార్మికులు పనిలోకి వచ్చారు— ఈ మొదట్లోనే పనులూ మొదలైనవి పని నిలిపివేస్తున్నాము. ఆ పనుల యొక్క పరిణామాలు ఈ సంవత్సరం కన్పిస్తాయని నా భరుసం. ఈ సంవత్సరం పూర్తి ఉత్పత్తిని చేరుకోవడానికి అడ్డు వస్తున్న విషయాలు మరికొన్ని వున్నాయి. ఉక్కు మొదలైన ముడి పదార్థాలు, అవుకాలమైన పరిణామాలు సాధించగలిగి అర్థం కావడంలేదు. పెట్రోలియం మొదలైనవి గూడా అర్థం కావడం లేదు. వచ్చే సంవత్సరం కంపెనీ పరిస్థితి అంత ఉత్సాహం కలగా కన్పించడం లేదు. అయినా మీరా యూకూమాన్య పద్ధతులు, సిబ్బంది కరణాలు పరిణామైన స్థాయిలో పనిచేసేట్టు తమ కార్యకలాపాలు పని చేస్తారని, సాధ్యమైన స్థాయికి ఖర్చులు తగ్గించగలరని, మీరు ధైర్యంతో వుండవచ్చు.

సిబ్బంది అందరికీ, మన వినియోగదారులకు అందరికీ, మన బ్యాంకర్లకు అందరికీ, ఆర్థిక సహాయం సంస్థలకు, మరి మన మనం నిరుడు పొందిన సహాయం సహకారాలకు హృదయపూర్వకమైన కృతజ్ఞత తెలుపుతూ ముగిస్తాను.

[కంపెనీ యొక్క 29 వ వార్షిక జనరల్ బాడీ సమావేశం యొక్క ప్రారంభోపన్యాసం కాదు.]

భారత ప్రభుత్వము

తంతి తపాలా శాఖ

డబ్ల్యు. బి. డబ్లు B 6 D 300-119 డబ్ల్యు. బి. డబ్లు [2 తీగ 3 బండ్లు] కు వాడి కట్టుటకు జైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్సు వారి ఆమోదము పొందిన పరమాణు సుండియు మరియు ప్రత్యేక ఫలముల సుండియు సీలువేయబడిన టెండర్లు తేది 1—1—71 సా॥ 3 గంటలకు మించకుండా చేరునట్లు పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్ వారికి పోరబడుతున్నది. స్పెసిఫికేషనులు, జతబడులు, కాంట్రాక్టు నిబంధనలు బ్యూరో (ఫ్రింటు డ్రాయింగులకు దరఖాస్తు చేసి పొందవచ్చును. సదరు దరఖాస్తులకు ఏదైనా ఒక పోస్టాఫీసులో రు. 5/— చెల్లించిపొందిన రశీదును జతపర్చవలెను.

స్పెసిఫికేషన్ వగైరాలకై వచ్చిన దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్, ఆంధ్ర సర్కిల్ వారికి తేది 28—12—70 సా॥ 3 గంటలలోగా చేరునట్లు పంపవలెను. డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్, ఆంధ్ర సర్కిల్; హైదరాబాద్ వారి నుండి పైన పేర్కొనిన స్పెసిఫికేషనులు, డ్రాయింగులు వగైరా పొందినతర్వాత షరతులు మరియు నిబంధనల ప్రకారం సీలు చేసిన టెండర్లను దాఖలు చేయవలెను.

davp 710(581)/70

ది ట్యూబర్‌క్లోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

HELP FIGHT TUBERCULOSIS

క్షయరోగ కు దూర కీజియే

స్థలదాతలు:

ఇండియన్ లీఫ్ టుబాకో డెవలప్‌మెంట్ కంపెనీ, లిమి

ప్రకటన

మా కృషి ఫలితంగా మా కృష్ణా జిల్లా కాపురస్తులు అయిన యర్రాసుబ్బన్నగారి భార్య వెంకాయమ్మగారు నర్సాపురం సబ్ కోర్టులో O.S 66/69నెంబరున పార్టిషను నిమిత్తం దావా వేసిన సందర్భములో మా క్లయింటుకు చెల్లెలున్నూ శృంగవృక్షం గ్రామ కాపురస్తురాలున్నూ అయిన దానరి బంగారమ్మ గారి కుమార్తెన్నూ ఆమె అల్లుడు అయిన సాపాలు ఏసున్నూ దావా వ్యాపారం చూచేవారు అప్పటిలో వారు మా క్లయింటు తరపున కోర్టులో దాఖలు చేయవలెనన్నీ చెప్పి కొన్ని తెల్లకాగితములు మీద వేలుముద్రలు వేయించి కొనియున్నారు. దావా వ్యాపారం రాజీఅయినది. సదరు పార్టిషన్ దావా సందర్భములో మా క్లయింటు ఖర్చులు అన్నియు ఆమె భరించు కొని యున్నది. ఎవరివద్ద ఎట్టి రుణములు చేసియుండలేదు. యిప్పుడు మా క్లయింటు యొక్క చెల్లెలు బంగారమ్మగారి కుమార్తెన్నూ అల్లుడున్నూ మా క్లయింటుయందు అక్రమముగా విరోధం వహించి ఆమె వలన అక్రమమైన లాభమును పొందవలెనే దురుద్దేశముతో ఉండి మా క్లయింటు వేలుముద్రలు వేసినవి తెల్లకాగితములు తమవద్ద ఉన్నవనిన్నీ వాటిపైన ప్రామిసోర్టు సృష్టించినదనిన్నీ చెప్పి చేయుచున్నట్లు మా క్లయింట్కి తెలిసినది. మరిన్నీ మా క్లయింటుకున్నూ ఉప్పులూరు గ్రామ పంచాయితీ సర్పంచి అయిన యర్రా చలపతిరావుగారికిన్నీ పేరు లేకుండా ఉత్తరములు వ్రాసియున్నారు. మా క్లయింటు ఇతరులు ఎవరికిన్నీ ఎట్టి రుణములు యివ్వనక్కరలేదు. యిట్టి సందర్భములో దానరి బంగారమ్మగారి కుమార్తెన్నూ అల్లుడున్నూ కలిసి ఎవరిపేరనైనను ప్రామిసోర్టు వగైరాలు సృష్టించే ఎడల అట్టి ప్రామిసోర్టు వగైరాలు మా క్లయింట్కి ఎంత మాత్రము బయిండు చేయవేరనని యిందు మూలముగా ఎల్లరకు తెలియ చేయుచున్నది.

N. Sangiah Nayudu B.A., B.L.
Vakil, Bhimavaram (W & DT)
తే 24—12—1970

మా పెట్రోలు మరియు కాస్మెటిక్సులు కొనుగోలు చేయండి

రాయల్ స్టైల్ అందరి తర్కాల్సు

మీకు మీరే ఆలోచించండి!

మెరుగు అయినవి

శ్రీ. పద్మి అత్తులు

(ప్రా నెం: 1—1—71

టాక్సు రు. 1/-

లోటరీ ప్రా పలితములు

ప్రా తేది 23—12—7

రు.5000 ప్రైజు నెం. G 568482

రు.500 ప్రైజు నెంబరు

H. 267400 H. 536548

E. 000790 H. 205020

D. 409493 B. 677938

F. 686909

ఇతర సిరీస్‌లలో పై నెంబర్లకు అనుకూలమైన రు.50 నెంబరు 56 కన్సోలేషన్ ప్రైజులు.

డైరక్టర్ స్టాల్ మేనేజ్ అండ్ స్టేట్ లాటరీస్, రాజమండ్రి, ఆంధ్రా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడము యేమనగా రాజంపేట ఫారెస్టు డివిజనుకు సంబంధించిన టూనాయల రూపాయిట్లు 1970—71 కి గాను బహిరంగముగా రాజంపేట డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసువద్ద 4—1—1971 వ తారీకు పనిట 11 గంటలకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచే వేలం వేయబడును. వివరములకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిని వేలం గానీ పోస్టు ద్వారాగానీ సంప్రదించవచ్చును.

[సం] టి. వి. రంగరాజన్
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, రాజంపేట.

65 H. P. రువేంద్రియన్ ట్రయాంగిల్ U-600 M పీల్చు టాక్టరు

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి

చెఱకు, పొగాకు మొదలగు పెద్ద వ్యవసాయ భూములకు అనుకూలమైనవి.

ధర రు 24,500/- టాక్సులు అదనం.

ఎక్కువ ట్రాక్టర్లు కొనుగోలు చేయువారికి మరియు సుగర్ ఫ్యాక్టరీలు, కోఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీలు మొదలగు సంస్థలకు డిస్కౌంటు ఇవ్వబడును.

సంప్రదించండి: సేల్సు ఆఫీసర్,

ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్-4

Phone No : 37223

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు గాం-(ప్రాజెక్టు వింగ్)

గోదావరి వ్యాలీ సర్కిల్ నెం. III,

రజాకార్ క్యాంపు: జగిత్యాల, కరీంనగర్ జిల్లా (అం.ప్ర)

టెండరు ప్రకటన నెం. 5/జ.వి.సి.-III/70-71

ఈ క్రింద తెలిపిన పనులకు సీల్డు టెండర్లు దిగువన అనుబంధ కాంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన కంపెనీల నుండి ఈ క్రింది సంతకముదారునికి తేది 28—1—1971 సా. 3—30 గంటల వరకు కోరబడుతున్నవి. సదరు టెండర్లు అదే దినము సా. 4 గంటలకు తెరవబడును.

పనుల నెంబరు	పని పేరు	అంచనా మొత్తము	డిపాజిట్ మొత్తము	టెండరు ఫారము వెల	టెండర్ పెట్టుటకు కావలసిన కనీస అర్హత
1.	సారంపేట ప్రాజెక్టు జి.ఎస్. కెనాల్ కి. మీ. 62.12 [పై 38/4+590] వద్ద బ్రిడ్జి పైపు అండర్ టన్నెల్ నిర్మించుట [కనీసం వారసుడు అడ్డముగా — 5 V అర్ 151 × 7.23']	రు. 14,00,000	రు. 27,500	రు. పై. 54-50	18 నెలలు
2.	సారంపేట ప్రాజెక్టు జి.ఎస్. కెనాల్‌కు మట్టి త్రవ్వకము & కట్టు పోయు పనులు:				
	అ] కి.మీ. 70.01 నుండి 70.81 [పై 43/4 నుండి 44/0]	6,66,000	16,625	36-00	18 నెలలు
	ఆ] కి.మీ. 70.81 నుండి 71.61 [పై 44/0 నుండి 44/4]	6,30,000	15,500	36-00	18 నెలలు
	ఇ] కి.మీ. 73.21 నుండి 74.01 [పై 46/4 నుండి 46/0]	3,48,000	8,700	36-00	18 నెలలు

1. పై పనులకు అగ్రిమెంటు ఫారం: ఎల్. ఎస్. కాంట్రాక్టు.
2. టెండరు డాకుమెంట్లకోరకు దరఖాస్తులు తేది 15—1—71 వరకు అందికొనబడును. పై దరఖాస్తులతోపాటు టెండరు డాకుమెంట్ల ఖరీదును రొక్కముగా గాని, తేది మనీఆర్డరు ద్వారాగాని పంపవలెను. టెండరు డాకుమెంట్లు పోస్టు ద్వారా పంపబడవు.
3. టెండరుడాకుమెంట్లను క్రింది సంతకముదారు ఆఫీసునందు, పనిదినములో చూచుకొనవచ్చును. టెండరు షెడ్యూళ్లు తేది 18—1—71 నుండి నమ్మలు చేయబడును.
4. ఇ. ఎం. డి. చెల్లింపులు, ఆదాయపు పెర్మనెంటు డిపాజిట్లు, ఇ. ఎం. డి. మరియు ఎస్. ఎస్. డి. కట్టివున్న బ్యాంకు గ్యారంటీ అంగీకారం వగైరాలు చెందిన ఇతర వివరములు ఆఫీసులోనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు రూలు నుసరించి యుండును. వీటిని టెండరు డాకుమెంట్లయందు చూచుకొనవచ్చును. యింకా ఏదైనా వివరములు కావలసి యుండిన, క్రింది సంతకముదారు ఆఫీసు నుండే, పని లోపాలో పొందవచ్చును.
5. ఎట్టి కారణములు తెలుపక యే టెండరును గాని లేక అన్ని టెండర్లను గాని, నిరాకరించు హక్కును క్రింది సంతకముదారు రిజర్వు చేసికొని యున్నారు.

తేదీ: రాజమండ్రి, జగిత్యాల
తేది 19—12—1970

కే. ఆర్. చూడామణి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.,
జి. వి. సర్కిల్ నెం. III, జగిత్యాల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పోస్టు ఆఫ్ రెవిన్యూ (ఎక్సైజ్) ఆఫీసు

నారాయణగూడ, హైదరాబాద్-29

టెండరు నోటీసు

నెం: No. 8361/AI/DCD/70

క్రింద తెలపబడిన పరుకులను సప్లయి చేయుటకు సీలు చేసిన టెండర్లు హైదరాబాద్-29, నారాయణగూడ యందలి పోస్టు ఆఫ్ రెవిన్యూ [ఎక్సైజ్] కార్యాలయానికి తేది 31—12—70 ఉదయం 11 గంటలకు పంపబడ వలసినదిగా కోరబడుచున్నది. టెండర్లను "డి ఎస్. ఆర్. గోవిందరావు, ఐ. ఎ. ఎస్. డిప్యూటీ కమిషనర్ [డిస్టిలరీస్] డిపార్టుమెంటల్ జాయింట్ సెక్రటరీ, పోస్టు ఆఫ్ రెవిన్యూ [ఎక్సైజ్] నారాయణగూడ, హైదరాబాద్—29" వారి పేరునకు పంపవలెను.

టెండర్లు అదే దినం సా. 3 గంటలకు దీనిని పంపకముదారునిచేగాని లేక ఆతనిచే నియమించబడిన వారిచేగాని హాజరుకాగోరు టెండర్లు లేక వారి ప్రతినిధుల యెదుట తెరవబడును.

ప్రతి టెండరుతోపాటు ఎర్నెస్టు మనీ డిపాజిట్టు క్రింద రు. 2,000 [రెండు వేల రూపాయలు మాత్రము] లకు "డిప్యూటీ కమిషనర్ [డిస్టిలరీస్] హైదరాబాద్" వారి పేరున స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి, హైదరాబాద్ నందు చెల్లింపబడునట్లు డిమాండు డ్రాఫ్టు జతపరచవలెను.

సరుకుల వివరములు: జి. ఐ. తీగల్స్, కొత్త ఒక్కొక్కటి కనీసం 225 రీటర్లు పట్టగల పరిమాణంగలిగి వుండవలెను.

జతపరిచే మొత్తం: 1000

షరతులు, నిబంధనలు:— టెండరుకు చెందిన షరతులు, నిబంధనలు, ఉపకరణాలు డిప్యూటీ కమిషనరు, [డిస్టిలరీస్], పోస్టు ఆఫ్ రెవిన్యూ [ఎక్సైజ్] నారాయణగూడ, హైదరాబాద్—29 వారి నుండి వ్యయముగా పొందవచ్చును లేక 50 పైసలు స్టాంపు అంటించిన స్వంత అడ్రసు గల కవరు ఇవ్వబడిన అభ్యర్థనపై పోస్టు ద్వారా పంపబడును.

ఫర్ డిప్యూటీ కమిషనర్ [డిస్టిలరీస్]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్ : : ప్రాజెక్టు వింగ్

టెండరు నోటీసు నెం. 12/SE(T)/ 1970-71

ఈ క్రింద తెలిపిన పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి, యీ క్రింది సంతకముదారునికి తేది 27—1—1971 సా. 3—00 గంటల వరకు సీల్డు టెండర్లు ఆహ్వానింపబడి, అదే దినము సా. 4—00 గంటలకు సదరు టెండర్లు తెరువబడును.

వరుస నెంబరు 1	పని పేరు 2	పని కుమారు మొత్తం 3	కంట్రాక్టు ఫారము 4	ధరావతు మొత్తము 5	టెండరు షెడ్యూలు వెల 6	కనీస అర్హత 7
1.	ఎస్. ఎస్. ఎడమ మెయిన్ కాలువ కి.మీ. 148.05 నుండి 149.66 కి.మీ. వరకు (పై॥ 92/0 నుండి 93/0 వరకు) మట్టి త్రవ్వకపు పనులు	7.94 లక్షలు	ఎల్.ఎస్	19,850	రు. రు. పై. 50.00+ 1-50 ఎస్.టి.	18 నెలలు
2.	ఎస్. ఎస్. ఎడమ మెయిన్ కాలువ కి.మీ. 154.49 నుండి 156.10 కి.మీ. వరకు (పై॥ 96/0 నుండి 97/0 వరకు) మట్టి త్రవ్వకపు పనులు.	5.73 లక్షలు	ఎల్.ఎస్	14,400	50.00+ 1.50 ఎస్.టి.	12 నెలలు
3.	ఎస్. ఎస్. ఎడమ మెయిన్ కాలువ కి.మీ. 164.15 నుండి 165.76 కి.మీ. వరకు (పై॥ 102/0 నుండి 103/0 వరకు) మట్టి త్రవ్వకపు పనులు.	7.13 లక్షలు	ఎల్.ఎస్	17,850	50.00+ 1-50 ఎస్.టి.	18 నెలలు
4.	ఎస్. ఎస్. ఎడమ మెయిన్ కాలువ కి.మీ. 167.67 నుండి 168.98 కి.మీ. వరకు (పై॥. 104/0 నుండి 105/0 వరకు) మట్టి త్రవ్వకపు పనులు.	9.91 లక్షలు	ఎల్.ఎస్	24,800	50.00+ 1-50 ఎస్.టి.	18 నెలలు

(1) టెండరు డాకుమెంట్ల ఖరీదును పే & అకౌంట్సు ఆఫీసరు, ఎస్.ఎస్. ప్రాజెక్టు, తేకులపల్లి, అమ్మంగారికి చెల్లించి ఇచ్చుటకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో దేనినుండి యైనప్పటికీ లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీనుండి గాని తీసిన డ్రాఫ్ట్ జతపర్చిన, టెండరు డాకుమెంట్ల నమ్మకమైన వెంట దరఖాస్తులను 12—1—1971 వ తేదీ వరకు అందుకొనబడును. టెండరుడాకుమెంట్ల ఖరీదు జతపర్చి వెంటనే దరఖాస్తులు లేక 12—1—1971 వ తేదీకి దరిమిలా అందుకొనబడిన దరఖాస్తులు నిరాకరింపబడవచ్చును. టెండరు డాకుమెంట్లు లేదా 15—1—1971 వ లేక అటు తరువాత పనిదినములందు యీ ప్రాజెక్టు పనుల ఆఫీసు పనివేళలలో నమ్మకమైన చిరునామాకు పంపబడవచ్చును. ఈ టెండరు డాకుమెంట్లను స్వయముగా పొందవచ్చును లేక పరిచయస్థులైన అధికారులచేత పొందవచ్చును. టెండరు డాకుమెంట్లు దరఖాస్తుదారు తమ దరఖాస్తులందు కోరియున్నవి తుదిలనేగాని పోస్టుద్వారా పంపబడవు. అట్లు కోరినవారు టెండరు డాకుమెంట్ల ఖరీదులోపల అదనముగా ఒక్కొక్కదానికి రు. 5/-(అయిదు రూపాయలు మాత్రము) పంపవలెను. టెండరు డాకుమెంట్లను పంపునప్పుడు రవాణాలో దాఖలు కాకుండా తమ పేరు అడ్రసు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎస్.ఎస్. కెనాల్స్ సర్కిల్, తేకులపల్లి వారు యిచ్చే బాధ్యత వహించరు.

(2) పి పరిస్థితిలోగాని టెండరు డాకుమెంట్ల ఖరీదు తిరుగు జమ యివ్వబడదు.

(3) పి కారణములను తెలియ జేయకుండానే సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., ఎస్. ఎస్. కెనాల్స్ సర్కిల్ రద్దుచేస్తే, యే టెండరును గాని లేక అన్ని టెండర్లనూ పూర్తిగా లేక పాక్షికముగా నిరాకరించు అధికారమును రిజర్వు చేసికొనియున్నారు.

(4) టెండర్లు తమ టెండరునకు ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటు జతపర్చి పంపవలెను.

(5) చీఫ్ ఇంజనీరు, ఎస్. ఎస్. కెనాల్స్‌వారి వద్ద రు. 50,000/- బిడ్ డిపాజిట్టు చేసి, నిర్మాణ పనులలో అనుభవమైన బాండు ప్రూఫ్ యిచ్చిన టెండరర్లు డిపాజిట్టును, తగ్గింపు రేట్లలో చెల్లించుటకు అధికారము గలిగియున్నారు.

ఎర్నెస్టు మనీ డిపాజిట్టు రు. 10,000/—(రూపాయలు పదివేలు మాత్రము) లకు మించిన సందర్భములలో, మొదటి రు. 10,000/—(పది వేల రూపాయలుమాత్రము) లకు పే అండ్ అకౌంట్సు ఆఫీసర్, తేకులపల్లివారి పేర డిమాండ్ డ్రాఫ్టు పంపవలెను. మిగిలిన సొమ్మునకు, కోర్టుకోణ్యమైయుండల, షెడ్యూల్డు బ్యాంకుల మండి బ్యాంకు గ్యారంటీ అంగీకరింపబడును.

స్థలం: తేకులపల్లి
అమ్మంగారిపేట:285
తేది 24-10-1970

(సం) డి. ఎల్. ఎన్. రాజు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.,
NSC సర్కిల్, తేకులపల్లి, అమ్మంగారిపేట.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 51

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1971 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon, and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1st January, 1964, and to repatriates from Burma and Ceylon who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 28th January, 1971 (8th February, 1971 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 12 and 15 permanent. Post at S. No. 11 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 3, 6, 13, 16 and 17 temporary but likely to be made permanent. Posts at S. Nos. 5, 7, 8, 9 and 14 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 2 and 4 temporary and to continue on year to year basis. Posts at S.

మధ్యంతర ఎన్నికలకు కొత్త కాంగ్రెసార్యవర్గం సుముఖత

ప్రభుత్వంచే వారురోజుల్లో తుది నిరయం: ఫిబవరిఆఖరు,లేదామార్చిపారంభంలో ఎన్నికలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:

మధ్యంతర ఎన్నికలు జరిగితే, కొత్తకాంగ్రెసుపార్టీకి మంచి అవకాశాలు వుంటాయని కాంగ్రెసుకార్యవర్గం స్థూలంగా అభిప్రాయ పడిందని కాంగ్రెస అధ్యక్షులు శ్రీ జగ్జీవనరాం నిన్న కార్యవర్గ సమావేశానంతరం ప్రకటించారు.

మధ్యంతర ఎన్నికలు జరపాలని భావించే నిర్ణయంలో ప్రభుత్వానికి అండకు కార వర్గం అనుమతి ఇచ్చింది.

కార్యవర్గం సామూహిక అభిప్రాయాన్ని విలేకరులకు ఆయన వివరిస్తూ మధ్యంతర ఎన్నికల జరపాలా లేదా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయించవలసివుందన్నారు. ఇందుకు సంబంధించిన తుదినిర్ణయం బహుశా వారం రోజుల్లో తెలియగలదన్నారు.

ఒక ప్రశ్నకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమాధానమిస్తూ, యు.పి., బీహార్‌లలోని పరిస్థితి గురించి అంతగా పట్టించుకోనక్కర్లేదని తెల్పారు.

1972 ఫిబ్రవరికి ముందు లోక్ సభకు ఎన్నికలు జరిగినప్పటికీ, తమపార్టీకి విజయావకాశాలు మంచి అవకాశాలు వున్నాయని కార్యవర్గంలోని సభ్యులు భావించారు.

మధ్యంతర ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న ప్రశ్నకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమాధానమిస్తూ, మధ్యంతర ఎన్నికలు బడ్జెట్ ఆమోదించబడిన తర్వాత రావాలని భావిస్తున్నారని ఎదురు ప్రశ్నవేశారు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ఉత్తరప్రదేశ్, బీహారు రాష్ట్రాలలో ప్రతిపక్షాలు అధికారంలో వున్న పరిస్థితి పరిశీలించి కూడా పరిశీలించిన తర్వాతనే పార్టీకి ఇలా అవకాశాలను గురించి కార్యవర్గ సభ్యులు ఆశాభావంతో వున్నారన్నారు.

కార్యవర్గంలో నిన్న జరిగిన చర్చల గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిర్ణయం తీసుకునేముందు పార్టీలోను, ప్రభుత్వంలోను సీనియర్ సహచరులతో సంప్రదిస్తారు.

పార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు నేటి సాయంత్రం ఇక్కడ సమావేశమవుతున్నది.

ఢిల్లీలో ప్రస్తుతం వున్నముఖ్యమంత్రులు శ్రీమతి గాంధీతో మరొక పరిసంప్రతింపులు జరుపుతగలరని భావిస్తున్నారు. ఈ వాతావరణంలో ఇక్కడ జరుగనున్న జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనడానికి ఇతరముఖ్యమంత్రులు కూడా ఢిల్లీ వచ్చినప్పుడు ప్రధాన మంత్రిని కలుసుకుంటారు.

నేటి చర్చలలో శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, శ్రీమతిఇందిరాగాంధి, వై. బి. చవాన్, గుల్జారీలాల్ నందా, పార్టీ ప్రధాన కార్యదర్శులు డా. ఎస్.బనాగుణ, డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ ప్రభృతులు పాల్గొనలేదు.

దాదాపు అందరు సభ్యులు, ఆహ్వానితులు. కార్యవర్గం సమావేశానికి హాజరవడం ఇటీవల ఇదే ప్రథమం. నిన్నటి సమావేశానికి హాజరుకానివారిలో శ్రీ డి. పి. మిశ్రా, శ్రీ డి. సంజీవయ్య, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి వున్నారు.

ఆహ్వానితులలో హాజరు కానివారు: శ్రీ కె. రఘురామయ్య, శ్రీ కె. హనుమంతయ్య, శ్రీ కె. టి. కోసలరామ్.

లోక్ సభకు 1972లో ఎన్నికలు జరుగాలని ఇద్దరు, ముగ్గురు సభ్యులు మాత్రం అభిప్రాయ పడినట్లు తెలుస్తుంది.

1972లో అయితే పార్టీకి మెరుగైన ఫలితాలు రావచ్చునని వారు భావించారు. అయితే అంతకన్నా ముందే ఎన్నికలు జరుగాలన్నవారు అధికంగా వ్యతిరేకించ లేదు.

(శ్రీ సిద్ధార్థశంకర్ రే (బెంగాల్) మాట్లాడుతూ తమ రాష్ట్రంలో ముందుగా ఎన్నికలు జరిగితే పార్టీకి నిస్సందేహంగా మంచి ప్రయోజనం పుండగలదని, రాష్ట్రపతిపాలన స్థానే ప్రజాప్రభుత్వం ఏర్పడితే పరిస్థితి కూడా మెరుగు పడగలదని అన్నారు.

బెంగాల్‌లోని అనేక ప్రతిపక్ష పార్టీలు కూడా రాష్ట్రంలో త్వరలో ప్రజా ప్రభుత్వం ఏర్పడాలని కోరుతున్నవన్నారు.

తమిళనాడులో ప్రతిపక్షాల పొత్తు వున్నప్పటికీ లోక్‌సభ సీట్లను కొన్నింటిని తమ పార్టీ గెలుచుకోగలదని తి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు శ్రీ ఆర్. వీ. స్వామినాథన్ తెలిపినప్పుడు సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

పార్టీ నిధులను గురించి సభ్యులు పలు ప్రశ్నలు వేశారు.

పార్లమెంటుతోపాటు శాసన సభలకు కూడా ఎన్నికలు జరగడంతో పాటుగా లోక్ సభకు మాత్రమే జరిగే ఎన్నికలలో ఖర్చు అధికం కాగలదని సభ్యులు అభిప్రాయ పడ్డారు.

ఈ చర్చలలో ఆశ్చర్య కరమైన విషయ మేమంటే ఇతర పార్టీలతో పొత్తును గురించి గాని, సర్దుబాట్లను గురించి గాని ఏ ఒక్కరు ప్రస్తావించక పోవడం. పైగా ప్రతిపక్షాల కలయిక గురించి పరిశీలించారుగాని తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేయాలని మాత్రం ఏ ఒక్కరూ సూచించ లేదు.

మధ్యంతర ఎన్నికల జరగాలని ప్రభుత్వం నిర్ణయించే పక్షంలో ఫిబ్రవరి చివరలోగాని, మార్చి ప్రారంభంలోగాని ఎన్నికలను నిర్వహించవచ్చు.

తమ రాష్ట్రాలలో పార్టీ గెలుచుకొనే సీట్ల సంఖ్య గురించి కొద్దిమంది సభ్యులు మాత్రమే మాట్లాడారు. అయితే లోక్ సభకు గా 520 స్థానాలలోను, 280కి పైగా పార్టీ గెలుచుకోగలదని పార్టీ నివుణులు అంచనా వేస్తున్నారు.

పేద ప్రజల సముద్ధరణకై కొత్తకాంగ్రెసు కార్యక్రమాలు

కర్మయోగి నిష్ట విధానాలుగా చిత్రించడం గర్హనీయమని కొత రఘురామయ్య ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిశంబర్ 25 : ప్రమాదంలో వెనుకబడిన పేదవర్గాలను సముద్ధరించడానికి అధికార కాంగ్రెసు అమలు చేస్తున్న అభ్యుదయ వర్గాలను కమ్యూనిస్టు విధానాలుగా కొన్ని రాజకీయపార్టీలు చిత్రించటం గర్హనీయమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు. తెనాలి తాలూకా కూచివూడిలో నిన్న సాయంత్రం జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ అభ్యుదయాన్ని వ్యతిరేకించే శక్తులు ఉన్నంతవరకు దేశంలో విప్లవం తప్పదని అన్నారు. లోగడ జరిగిన పోరాటాల మూలంగానే ఇప్పుడు పశ్చిమబెంగాలులో అరాచక పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన వివరించారు. 20 సిండికేట్లలో దేశం తగిన అభివృద్ధిని సాధించిన జపాన్ పెరుగుదల దామాస్తాయిలో అభివృద్ధి జరుగలేదన్నారు. పేదల పరిస్థితి మెరుగుపరచి తరతమ బేధాలు తగ్గించరాదని భావించేవారు కాంగ్రెసుపార్టీనుంచి వెళ్లిపోయారని శ్రీ రఘురామయ్య అన్నారు. ధనవంతులకు అండగా ఉన్న పార్టీలకు దేశంలో స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజల పేదరికాన్ని భరించలేకపోతున్నారని, మారుతున్న పరిస్థితుల కనుగుణంగా తన ఉద్యోగాన్ని, విధానాలను రూపొందించుకొంటుందని ఆయన తెలిపారు. ఆస్తి పాక్కుల తీసివేయాలని తమ పార్టీ ఆలోచిస్తున్నట్లు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితి నిర్ధరించే బిల్లు త్వరలో రాగలదని అన్నారు. ప్రజలు తమకు జరుగవలసిన సౌకర్యాలు జాప్యం జరిగితే సహించరని, ఇది ఇప్పుడు వచ్చిన చైతన్యమని దేశానికి శుభసూచకమని శ్రీ రఘురామయ్య అభివర్ణించారు.

ప్రారంభంలో శ్రీ వల్లూరి చిత్తరంజన్ స్వాగతం చెబుతూ అధికారంలో ఉన్న కొందరు అవలంబిస్తున్న స్వార్థ రాజకీయాలవల్ల పార్టీ నిర్జీవంగా తయారవుతుందని ఆందోళన వెలబుచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ నన్నపనేని వెంకట్రావు మాట్లాడుతూ కాంగ్రెసు నిలిక అనంతరం ఇందిరాగాంధి నాయకత్వం పట్ల ప్రజలలో కొత్త ఆశలు చిందించాయని అన్నారు. కొత్త కాంగ్రెసులోని పాత వాసనలు గలవారు అయటకు వెళ్లవచ్చని అన్నారు.

శ్రీ రఘురామయ్య నిన్న అప్పటిలూరు, చెబ్రోలు, రెడ్డిపాలెం గ్రామాల పర్యటించారు.

ఆంధ్ర నక్సలైట్ నాయకులకు మరణశిక్ష రద్దు

రాష్ట్రపతి కి జయప్రకాశ్ విజ్ఞప్తి

ముజఫర్‌పూర్, డిశంబరు 25 : ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన నలుగురు నక్సలైట్ నాయకులకు విశాఖపట్టణం జిల్లా జడ్జి విధించిన మరణశిక్షను రద్దు చేయవలసినదిగా రాష్ట్రపతికి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న విజ్ఞప్తి చేశారు.

మరణశిక్ష విధించబడిన నక్సలైట్ నాయకులు శ్రీయుతులు నాగభూషణం పట్నాయక్, నారెల శేఖర్, జి. పైడయ్య, ఎల్. లచన్న.

మరణశిక్ష విధింపు సమస్యను గురించి తీవ్రంగా ఆలోచించవలసినదనీ, మరణశిక్షల నుంచి రాజకీయ నేరస్తులను మినహాయించాలనీ దానికి సమ్మతించవలసినదని ప్రధానమంత్రికి, ప్రతిపక్షాల పార్టీలకుకూడా శ్రీ జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర భారతదేశంలో మరణశిక్ష విధింపబడిన తొలి రాజకీయ నేరస్తులు వీరేనన్నారు.

అయితే తాము నక్సలైట్, నక్సలిజం తరపున తాము వ్యవహరించడం లేదనీ,కాని వారిని మామూలు క్రైదీలతో కలిపివేయడానికి తాము అంగీకరించలేమనీ ఆయన అన్నారు.

పద్దెనిమిదేండ్లకే వోటు హక్కు వుండాలి: శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబర్ 25

పదెనిమిదేండ్ల వయస్సు పైబడిన యువజనులకు వోటింగ్ హక్కు యివ్వాలని సంస్థా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి చేశారు

సంస్థా కాంగ్రెసు యొక్క విద్యార్థి విభాగంయొక్క ద్వితీయ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ నిజలింగప్ప ప్రస్తుతం దేశం అగ్ని పరీక్షలో వున్నది అన్నారు. ప్రజలుప్రజాస్వామ్యాన్ని ఎన్నుకుంటారా? లేకనిరంకుశత్వానికి తల ఒగ్గుతారా ? అన్నది వారు తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి వుంటుంది అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోను పశ్చిమ బెంగాల్‌లోను తమ పార్టీ సభ్యులకు లంచం యిచ్చి ఆకట్టుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయిఅని ఆయన ఆరోపించారు. దేశాన్ని సరియైన పద్ధతిలోకి మళ్లించే ప్రయత్నం యువత అతి జాగ్రత్తగా చేయాలి అని శ్రీ నిజలింగప్ప హెచ్చరించారు.

ఆయన తమప్రసంగం చివర భారత్‌సుదర్శిం చండి. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అన్న నినాదంతో ముగించారు.

యువజన కాంగ్రెస్ కన్వీనర్ శ్రీమతి తారా కేశ్వరీ సిన్హా ఈ సభలో యువజనుల నుద్దేశించి ప్రసంగిస్తూ దేశ వ్యాప్తంగా యువకులు 18 వ ఏట వోటింగ్ హక్కు రావాలనే ఉద్యమాన్ని లేవదీయాలని ఉద్బోధ చేశారు.

గాంధిగారి పద్ధతిలో ఇప్పటిసుంచేవుద్యమం ప్రారంభించి ఈ 18 ఏండ్లకే వోటు పద్ధతి వచ్చే ఎన్నికల నాటికు అమలు అయ్యేటందుకు కృషి చేయమని ఆమె చెప్పారు.

దేశంలోని విద్యావిధానాన్ని మార్చివేసి, విద్యార్థి ప్రతినిధులతో సంప్రదించి రూపొందించాలి అని ఆమె అన్నారు.

18 సంవత్సరాలకే వోటు హక్కు యిచ్చినట్లయితే మరో కోటి మందికి వోటింగ్ హక్కు రాగలదని ఆమె అన్నారు.

ప్రధాని ఇందిరాగాంధి ఇందుమించు ఒక నియంతయేనని దేశాన్ని నియంతృత్వంనుంచి రక్షించటానికి యువత పూనుకోవాలని ఆమె అన్నారు.

బొంబాయి, డిశంబరు 25 : ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ పైలెట్లకు తాత్కాలిక సహాయం మంజూరు చేయనక్కరలేదని బొంబాయి హైకోర్టు తీర్పు చెప్పింది.

ఆర్థో విమానాలను నడపడానికి నిరాకరించిన పైలెట్లపై యజమానులు ఎట్టి చర్య తీసుకోకుండా చూడాలని కోరుతూ పైలెట్లు రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

పైలెట్లపై కేసు విచారణ కొనసాగవచ్చునని అయితే యజమానులు తమ్మోగ్రతుని నిర్ణయాలకు రాకూడదని ఆయన తన తీర్పులో పేర్కొన్నారు.

హర్యానా మాజీ మంత్రి ఎన్నిక రద్దు

హైకోర్టు తీర్పు

చండీఘర్, డిశంబరు25 : హర్యానా శాసనసభకు బల్లాబుర్గర్ నియోజకవర్గం నుంచి శ్రీ హర్‌ద్వారిలాల్ ఎన్నిక చెల్లదని పంజాబ్, హర్యానా హైకోర్టు నిన్న తీర్పు యిచ్చింది.

ప్రజా ప్రాతినిధ్యం చట్టం 127వ సెక్షన్ క్రింద శ్రీ హర్‌ద్వారిలాల్ అవినీతి పద్ధతుల అవలంబించారని యీ తీర్పులో పేర్కొన్నారు. దీని ప్రకారం ఆయన ఆరేళ్ల పాటుఎన్నికల్లో పాల్గొనడానికిఅర్హుడుకాడు.

గత జూన్‌లో యీ నియోజకవర్గంనుంచి జరిగిన ఎన్నికలో వోడిపోయిన ఒక అభ్యర్థి శ్రీ కన్వర్‌సింగ్ ఎన్నిక దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ నారులా అనుమతించారు.

శ్రీ భగవత్‌దయాల్ శర్మ మంత్రివర్గంలో శ్రీ హర్‌ద్వారిలాల్ హర్యానాలో విద్యామంత్రిగా పనిచేశారు.

ఈ తీర్పు అనంతరము శ్రీ హర్‌ద్వారిలాల్ ఒక స్టే దరఖాస్తును దాఖలు చేశారు. ఈ దరఖాస్తుపై నిర్ణయం జరిగేవరకు కోర్టు తీర్పు అమలును న్యాయమూర్తి స్టే చేశారు. ఇందువల్ల శ్రీ హర్‌ద్వారిలాల్ శాసనసభకు హాజరు కావచ్చుకాని వోటింగులో పాల్గొనే వీలు ఉండదు.

జీతం తీసుకోరాదని ఉత్తరప్రదేశ్ ఉపమంత్రి నిర్ణయం

లక్నో, డిసెంబరు 25 : జీతం తీసుకోకుండా గౌరవ వేతనంతో తాను పని చేయగలనని ఉత్తరప్రదేశ్ ప్రణాళిక, సాంఘిక సంక్షేమ ఉపమంత్రి శ్రీమతి ఇందిరా హోస్కోటే నిన్న ప్రకటించారు.

ఉత్తర ప్రదేశ్ మంత్రి వర్గంలో జీతం తీసుకోకుండా పనిచేసే మంత్రి బహుశా ఆవిడే కావచ్చును. కొంత ఆత్మ పరిశీలన తరువాత తాను ఈ నిర్ణయం చేసినట్లు ఆవిడ తెలిపారు.

మైసూరు ప్రభుత్వం రాజీనామా చేయదు

ముఖ్యమంత్రి స్పష్టీకరణ: పరిహారం సవరణపై సభ్యులమధ్య వాగ్వివాదం

బెంగుళూరు, డిసెంబర్ 25:

పరిహారం సమస్య నాకుతో మైసూరు శాసనసభ్యులను మంత్రివర్గాన్ని రాజీనామా చేయించి శాసనసభను రద్దు చేసి రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టేటట్లు చేయాలని కొంతమంది కృతనిశ్చయంతో ఉన్నట్లున్నారని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ చెప్పారు.

రాష్ట్ర శాసనసభ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కూడా ఈ సమావేశములో ఉభయ కాంగ్రెసు శాసనసభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. కొంత గందరగోళంకూడా జరిగింది. సభలో చర్చను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి దాదాపు రెండు గంటల పేపు ప్రసంగించారు.

మంత్రివర్గం, శాసనసభ్యులు, పార్లమెంటుకు ఎన్నికయిన సభ్యులు రాజీనామాచేసినంత మాత్రాన పరిహారం సమస్యకు పరిష్కారం లభించదు అని శ్రీ వీరేంద్రపాటిల్ ఉద్ఘాటించారు.

మహాజన్ కమిషన్ నివేదికను పార్లమెంటుకు సమర్పించినందువల్ల, ఉత్పన్నమైన పరిస్థితిపై చర్చించడానికి శ్రీ పాటిల్ ఒక తీర్మానం ప్రతిపాదించారు.

మైసూరు న్యాయం కలిగేటట్లుగా దాన్ని, పార్లమెంటు సభ్యులను ఒప్పించేందుకు శాసనసభ్యులంతా ఐకమత్యంతో పర్యవసించుకోవలసిన సమయం వచ్చిందని ఆయన చెప్పారు.

వివిధ పార్టీల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి అందరికీ ఆమోదయోగ్యమైన అంగీకారానికి రావాలని నిశ్చయించి ఈ ఈ పక్షి సమావేశాన్ని ఏర్పాటుచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శాసనసభలో వివిధపార్టీ సభ్యులు వివిధతీర్మానాలు ప్రతిపాదించారు. మహాజన్ కమిషన్ నివేదికనుపార్లమెంటుకు నివేదించడంద్వారా కేంద్ర ప్రభుత్వం సముచితంగా వ్యవహరించినదని ఒకరుతీర్మానం ప్రతిపాదించారు. శాసనసభ్యుల ఎం.పి. లు రాజీనామా చేయాలన్న తీర్మానాన్ని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టారు.

మైసూరులో రాష్ట్రపతి పాలన కావాలని కోరుతున్నారా లేక రాష్ట్ర ప్రయోజనాలు కాపాడబడాలని కోరుతున్నారా అని శ్రీ పాటిల్ ప్రశ్నించి, మైసూరు ఎం.పి. లు రాజీనామాచేస్తే రాష్ట్రం తరపున మాట్లాడే వారెవరున్నారని అన్నారు.

కొత్త కాంగ్రెసు సభ్యుల అడ్డు సమస్యలకు శ్రీ పాటిల్ ఉద్దేశంతో సమాధానాలు చెప్పారు.

శ్రీ హెచ్. సదాశివప్ప (కొత్త కాంగ్రెస్) : ముందు మీరు రాజీనామా చేయండి. ఆతర్వాత మేము చేస్తాము.

శ్రీ పాటిల్ : రాజీనామా చెయడానికి నేను భయపడటంలేదు. కాని రాజీనామా చేయడమంటే కర్తవ్యానికి దూరం కావడమే.

కేంద్రప్రభుత్వం తాము ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేటట్లు ఎలా ఒత్తిడి చేయాలన్నదే ఇప్పుడున్న ప్రధాన సమస్య.

సరిహద్దు సంఘటనలపై కాలుదాటి తీర్మానాలు ప్రతిపాదించడం ద్వారా చర్చను నిలిపివేయాలని నిషోర్ రాష్ట్ర ఏకీకరణ సమితి సభ్యులు ప్రయత్నించారు.

ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాగప్ప, శ్రీ సిద్ధవీరప్పలు కూడా కాలుదాటి తీర్మానాలు ప్రతిపాదించారు.

శ్రీ సిద్ధవీరప్ప మాట్లాడుతూ శ్రీ పాటిల్ పై క్రిందివిధంగా ఆరోపించారు.

"సంస్థా కాంగ్రెసు కేంద్ర ప్రభుత్వంతో తగవు పెట్టుకున్నది. ముఖ్యమంత్రి రాజీనామాచేయడం మంచిది. శ్రీ పాటిల్ ముఖ్యమంత్రిగా వున్నంతకాలం రాష్ట్రానికిన్యాయం జరుగదు.

అవిభక్త కాంగ్రెసులో శ్రీ నిజలింగప్ప అధ్యక్షుడుగా వున్నప్పుడు సరిహద్దు సమస్య పరిష్కారం విషయంలో మనరాష్ట్రం మంచి అవకాశాన్ని జారవిడిచింది. ఈ సరిహద్దు సమస్యను పరిష్కరించ దలచానని ప్రధానమంత్రిచెప్పినప్పుడు ఈ మొత్తం వ్యవహారాన్ని ముఖ్యమంత్రి శ్రీ పాటిల్‌కు తాను విడిచిపెట్టానని శ్రీ నిజలింగప్ప ప్రధాన మంత్రితో చెప్పినట్లు తెలిసింది. ప్రధానమంత్రి శ్రీ పాటిల్‌ను ప్రస్తావించగా మొత్తం వ్యవహారాన్ని తనగురువైన నిజలింగప్పకే విడిచిపెట్టానని చెప్పారట"

ఈ ఆరోపణలు వినగానే ముఖ్యమంత్రి శ్రీ పాటిల్ చివాల్నలేచి " నా ఆరోపణలను రుజువు చేయగలరా?"అని సవాలు చేశారు. ఇంతలోనే సంస్థా కాంగ్రెసు సభ్యుల కేకలు వినబడినాయి.

తన ఆరోపణలను రుజువు చేయగలనని సిద్ధవీరప్ప ఎదురు సవాలు చేశారు.

అవిభక్త కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో సరిహద్దుసమస్యను ప్రస్తావించడానికి తాను సిద్ధపడినానని, కాని అస్వస్థతవల్ల ప్రధాన మంత్రిల సమావేశానికి హాజరు కాలేదని, శ్రీ సిద్ధవీరప్ప చేసిన ఆరోపణ చాలా తీవ్రమైనదని శ్రీ పాటిల్ అన్నారు.

రాష్ట్రంలో ప్రశాంతత

ఆంధ్రప్రదేశ్‌లోని పెద్దకాపులలో గత నాలుగు రోజులుగా అల్లర్లు జరిగాయి. కాస్త రాత్రికి పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు సమాచారం చేరింది.

కొన్ని చోట్ల స్వల్ప సంఘటనలు జరిగినట్లు వార్తలు వచ్చాయి.

ద. ఆఫ్రికాకు ఆయుధాలు

బ్రిటిష్ చర్య పమాదికరమని కెనడా ప్రధాని హెచ్చరిక

అట్టావా, డిసెంబర్ 25:దక్షిణఆఫ్రికాకు ఆయుధాలు విక్రయించాలని బ్రిటన్ సంకల్పించడం కామన్వెల్త్‌కు చాలా ప్రమాదకరమని కెనడా ప్రధాని శ్రీ పియరీట్రూడో నిన్న పార్లమెంటులో ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో హెచ్చరించారు.

ఈ విషయంలో ఏదో ఒక సర్దుబాటు సాధ్యమని, అందు నిమిత్తం తతిమ్మా కామన్వెల్త్ నాయకులతో చర్చిస్తున్నానని ఆయన అన్నారు. కెనడా ప్రధాని సింగపూర్‌లో జరిగే కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనేందుకు జనవరి 5 న బయలుదేరుతున్నారు.

—:o:—

నమ్మె విరమణకై పైలటుకు కేంద్రమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశంబర్ 25 : నమ్మె విరమించి, వెంటనే పనులలోనికి చేరవలసిందని ప్రభుత్వం ఎలాంటి సగ సాధింపు విధానాన్ని అవలంబించదని ఇండియన్ ఎయిర్ లైన్స్ పైలట్లకు పౌరవిమానయానశాఖ మంత్రి డాక్టర్‌కరణ్‌సింగ్ నిన్న మరల విజ్ఞప్తిచేశారు.

పరిష్కారానికి ఎయిర్‌లైన్స్ సంస్థ నూచించిన ప్రతిపదికను తాము జాగ్రత్తగా పరిశీలించామనీ, అది సమంజసంగానే ఉన్నదనీ ఆయన అన్నారు.

ఆర్థో విమానాల పరిస్థితి అసంతృప్తికరంగా ఉన్నదన్న ఆరోపణను ఎయిర్‌లైన్స్ ప్రతినిధి ఒకరు ఖండించారు.

ఆర్థో విమానాలు సుమారు మూడేళ్ల నుంచి నడుస్తున్నాయనీ, భద్రతకు వీటి వల్ల ఎలాంటి విక్కు రాలేదనీ, ప్రధాన మంత్రి, రాష్ట్రపతికూడా ఆర్థో విమానాలో పర్యటిస్తున్నారనీ ఆయన అన్నారు.

భద్రత లేదని భావించే ఏ విమానాలను ప్రపంచంలో ఏ విమాన సంస్థకూడా సర్వీసులో పెట్టదన్నారు.

రక్తపోటు పూర్తిగా బాగైనది!!!

వైద్య నాయుడుగారు శ్రీ గ్రంధే రఘురాములుగు పట్టారికి

పొగాకుపల్లెం పోస్టు ఒంగోలు జిల్లా (ఎ. పి.)

అత్యంత భక్తి పూర్వక నమస్కారములు.

నేను సుమారు నాలుగు, ఐదు సంవత్సరములనుండి రక్తపోటు వలన బాధపడుచుంటిని. నేను తీసికొనని ఇంగ్లీషు మందు లేదు. చూడని డాక్టరు లేదు. కాని ఏమియు ప్రయోజనము కలుగలేదు. నా వృత్తి శాస్త్రీయమగు ప్రాచీన భరతనాట్యము. ఈ వ్యాధి వలన బయటతిరుగుటకు శక్తి లేక పోయినది కొద్ది దూరమునడచిన ఆయాసము వచ్చుట, తలతిరుగుట, క్రింద పడినట్లగుట ఉండినది. జీవితముపైననే రోత పుట్టినది. మూడు మాసములు మీ సిద్ధ ఔషధమును సేవించినంతనే నాకు వ్యాధి పూర్తిగా బాగైనది. బలము శక్తి కలిగినది. ఇప్పుడు భరత నాట్యములో అభినయించుటయే గాక, నాట్య ప్రదర్శనములు కూడా యిచ్చుచున్నాను. నేను మీకెంతయో ఋణపడియున్నాను. భగవంతుడు మీకు ఆయురారోగ్య భాగ్యములు ప్రసాదించుగాక.

H NO. 5/450
5 వ రోడ్డు
అనంతపురం

మీ విధేయుడు
(సం, పి కేశవనాథ్ నాట్యాచార్య

SUVARNA



ఉషా

డీజిల్ ఇంజను పంపు సెట్టుతో మీపొలములో బంగారం పండించండి



"ఉషా" కే, మరియు కే.కే హార్స్ పవర్ 1600 ఆర్.పి.యమ్. నీటిపు. నీటి చేత చల్లబడే డీజిల్ ఇంజన్ పంపు సెట్లు "ఉషా" మరియు ఇతర ప్రాంతీయ సైజు పంపులకు కూడా ఉపయోగపడును.

ప్రభుత్వము వారిచే అమోదింపబడినది

ఆంధ్ర ప్రదేశ్‌లో తయారు చేయబడినది.

US7877LA

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. మార్గశిర త్రయోదశి
1970 సం. డిసెంబరు 6 శని
తి : త్రయోదశి : సా. 7.30 అనూరాధ సా. 7.02, వర్జ్యం. రా. 12.27 నుండి 2.00 వరకు.

1970 సం. డిసెంబరు 27 ఆదివార
తి : చతుర్దశి : సా 6.07, వర్జ్యం సా. 6.18, వర్జ్యం : రా. 1.53 నుండి 3.24 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి మొనరించి
నరవర యప్రియమును తన మనమందునెఱిగి దా
నొరులకు నవి సేయకునిని
పరాయణము పరమ ధర్మ పదముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. మార్గశిర బ. త్రయోదశి శనివారం

ఆసియా రాజాల మధ్య ఆర్థిక సహకారం

—:o:—

ఆసియా దేశాల ఆర్థిక మంత్రులు కాబూల్‌లో మా వేశమై ఆసియా క్లియరింగ్ యూనియన్ స్థాపన విషయమై ఒప్పందాన్ని ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు. అదే విధంగా వాణిజ్య విస్తరణ విషయం గూడా అదుపులో చిందబడింది. ముందు ఆ సమావేశంలో కొన్ని అభిప్రాయ భేదాల వంటివి వచ్చినా, ఈ రెండు ముఖ్యమైన అంశాల విషయంలో మాత్రం ఏకగ్రీకారం కుదిరడం ముదావహమైన విషయం. ఎందుచేతనంటే ఈ క్లియరింగ్ యూనియన్ స్థాపన వల్ల ఈ రాజ్యాల మధ్య లావాదేవీల చెల్లింపు ఎద్దుతులు సుకరమై ఈ దేశాలు విదేశ ద్రవ్యాన్ని పొదుపు చేసుకోగలగడం సాధ్యం అవుతుంది. భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఈ విషయాన్ని ఆ సమావేశంలో చక్కగా వివరించారు.

ఇప్పుడు కాబూల్ సమావేశంలో ఈ క్లియరింగ్ యూనియన్ వ్యవహారాన్ని గురించి, వాణిజ్య విస్తరణ పథకం అను విషయం గురించి జరుపుకోబడిన ఏర్పాట్లలో, ఆసియా అభివృద్ధి విషయంలో ఆసియా దూర ప్రాచ్య మండి రాజ్యాలు ఎంతగా పరాయణత్వంతో పనిచేస్తున్నదీ వ్యక్తం అవుతున్నది. ముందు ఈ ప్రతిపాదనలను గురించి కొన్ని సంకోచాలు మొదలైనవున్నా, భారతి దేశ కృషి వల్ల ఆ అలోహాలు తొలగి, పర్యవసానం ఆమోదయోగ్యంగా తుండిగల విధంగా ప్రతిపాదనలతో డీ ప్రకటన జరిగింది. ఆసియా రిజర్వు బ్యాంకు ఏర్పాటు విషయమైన ప్రతిపాదనను గురించి మాత్రమే ఇంకా ఆలోచించవలసి ఉంది.

1967 లో ఆసియా ఆర్థిక మంత్రుల మండలి ఏర్పాటు చేసినదిగ్గిరనుంచి జరిగిన కృషి ఫలితంగా ఇప్పుడు ఈ ఏర్పాట్లు కుదిరాయంటే, అది గొప్ప చెప్పుకోవలసిన విషయమే కాని వేరు కాదు. అందుకే భారత విదేశాంగ మంత్రి శ్రీ కాబూల్ ప్రకటనను ఆసియా ప్రజలు ఆనందోత్సాహాలతో అభినందించారు. ఒక కొత్త ఆసియా ఈ ప్రకటనతో జన్మించిందన్నారు. ఇది అతిశయోక్తి కాదు. ఆసియా దేశాల ఆర్థిక సమస్యలు దాదాపు ఒకే విధంగా ఉంటాయి. ఈ లక్ష్యాలన్నీ ఒకే రకమైన కష్టాలను, కష్టనష్టాలను ఎదుర్కొంటున్నాయి అయినా, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి ఇంతవరకు ఈ రాజ్యాల మధ్య పెద్ద వాన్ని హిత్యం అంటూ కుదరలేదు. ఇందుకు కారణాలు ఏమైనా కావచ్చు. ఇప్పుడు ఈ అన్ని రాజ్యాలు గూడా ఆ నాన్ని హిత్యాన్ని యోక్క అవసరాన్ని ఎప్పుడు సహకారం యొక్క ఆవశ్యకతను గుర్తించాయి. గ్రహించి వంతి మాత్రంతో ఏమీ జరగవు. ఆ ఆకాంక్షను అమలులో పెట్టగలిగిందులకు తగు కార్యక్రమాలు, తగు వ్యవస్థలు రూపొందించబడవలసి ఉంటుంది. ఈ బాధ్యత సమావేశంలో అందుకు గట్టి కృషి జరిగినట్లున్నది. ఏర్పాట్లు జరిగాయి. అందుకే ఆ సమావేశం, ఆ సమావేశం నిర్ణయాలు విశిష్టమైనవై ఆసియా రాజ్యాల మధ్య అతోధిక సహకార సాధనకు రాచబాట నిర్మించడానికి సమర్థాలై ఉన్నాయి.

మృత వీరుల సంస్మరణదినం

కార్యక్రమం పదతి మార్చాలని రాష్ట్రపతికి

ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 25 : మహాత్మాగాంధీ వర్ధంతిరాడు అనగా జనవరి 30 తేదీ పాటించే మృతవీరుల సంస్మరణోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలను భరత సంప్రదాయానికి తగినట్లు మార్పు చేయాలని సూచిస్తూ సంస్థా కాంగ్రెస్, ఎస్. ఎస్. పి., జనసంఘం, బి. కె.డి, సి. పి. ఐ, సి. పి. ఎం. ఎం. పి. లు సహా 42 మంది పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి విజ్ఞాపన సమర్పించారు.

30 వ తేదీ మధ్యాహ్నం 11 గంటలకు రెండు నిముషాల మౌనం పాటించడం బాగా లేదని, ఆ పద్ధతికి సామ్రాజ్యతత్వంతో సంబంధం ఉన్నట్లుగా ఉంటున్నదని, కనుక సాయంత్రం 5 గంటలకు అనగా మహాత్మాగాంధీ అమరులయ్యారని సమయానికి రెండు నిముషాల మౌనం పాటించడం ఉచితంగా ఉంటుందని ఈ విజ్ఞాపనలో పేర్కొన్నారు.

అట్లాగే మహాత్మాగాంధి సమాధిపై రాష్ట్రపతి పుష్పగుచ్ఛాన్ని సమర్పించడం, దేశ మంతటా 11 గంటలకు రెండు నిముషాల మౌనం పాటించడం సాయుధ దళాల చరమ గీతిని ఆలాపించడం, ఛి భారత సంప్రదాయానికి తగినట్లుగా లేదని పేర్కొన్నారు.

సాయుధ బలాల చరమగీతి పాడటం కూడా సామ్రాజ్య సంప్రదాయ తత్వంతో కూడినదేనని, కనుక సంస్మరణోత్సవానికి వచ్చిన సమూహంచేతనందేమోతరం పాడించడం ఉచితమని, అందుకుఅనుమతి ఇవ్వాలనికూడా వీరు కోరారు.

ఉరికంబాలెక్కిన స్వాతంత్ర్య వీరులు చాలామంది నందేమాతరం గీతాన్ని ఆలపిస్తూనే ఉరికంబాలెక్కారని ఈ గీతాలపన ప్రజలకు ఉద్దీపనం చేయగలదని ఉరిపారిం చారు.

రెండు లారీల బోల్తా

12 మంది మృతి

25 మందికి గాయాలు :

ఖమ్మంజిల్లాలో దుర్ఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కొత్తగూడెం, డిశంబరు 25 : కొత్తగూడెంకు చెందిన లారీ ఒకటి మొన్న భద్రాచలంనుండి కర్రదూలాలు తెస్తూయుండగా ఇక్కడికి 8 కిలోమీటర్ల దూరంలోయున్న పాల్వంచవద్ద మలుపు త్రిప్పబోతుండగా బ్రేకులు పనిచేయక పోవడంవలన ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు.

మరి పదిమంది తీవ్ర గాయాలకు లోనుకావడం జరిగింది. వారంతా వరుసన్నున్న లారీపై కూర్చుండి వస్తున్నట్లుగా తెలిసింది. గాయపడిన వారిని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోచేర్చడం జరిగింది. తీవ్రగాయాలకు లోనయిన ఒకవ్యక్తి గతరాత్రి ఆసుపత్రిలో మరణించడంతో మృతుల సంఖ్య 7 కి పెరిగింది. లారీ డ్రయివరు కూడా గాయపడినట్లు సమాచారం అందినది.

ఇక్కడికి 35 కిలోమీటర్ల దూరంలో వున్నమహబూబాబాద్—మెల్లందుర్లోడ్డుల ఇదే తరహాకు చెందిన మరియొక లారీ ప్రమాదంలో గురు మరణించినట్లుగా నేడిక్కడికి అందిన అధికార వార్తలు ధృవీకరిస్తున్నవి. మరి 13 మంది గాయపడడం జరిగింది. మరణించిన వారిలో ఇద్దరు స్త్రీలు కూడా యున్నారు. వారిద్దరు తల్లీ కూతుళ్లని చెప్పబడుతోంది. గాయపడినవారిని యెల్లందులోని సింగరేణి కాలరీల ఆసుపత్రిలో చేర్చడం జరిగింది.

ఈ రెండు ప్రమాదాల ఫలితంగా 12 మంది మరణించారు. 25 మంది గాయపడినారు. పోలీసులు దర్యాప్తు గావిస్తున్నారు. మృతులకు బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

రాష్ట్రాలు పునర్వ్యవస్థీకరణ

ఎ. వాసుదేవరావు

సమాచార, పౌరసంబంధ శాఖామాత్యులు

దేశ పటంలో మంచి సంస్థానాల ఆతుకులను తుడిచి వేసి, వాటిని సాధ్యమైనంత వరకు మిగతా భారతదేశ రాష్ట్రాలతో సమం చేయడమే కీ. శే. సర్దార్ పటేల్ పూనుకుని విస్తరించిన దేశ సమైక్యతా కృషికి ప్రాతిపదిక. దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అఖండ భారతావనికి స్థిరత్వం చేకూర్చడానికి సర్దార్ పటేల్ అనం పూర్తిగా నిలిపిన పనిని పండిట్ పంత్ పూర్తి చేశారు. ఈసారి జరిగిన పరిష్కారాన్ని యథార్థాన్ని కాదని సమస్యను తిరిగి లేవదీయడం విజ్ఞత గల మన తరంవారికి అనిపిస్తుంది. ఏదో ఒక కొద్ది కాలం పాటుతప్ప ఒకే రాజకీయ పరిపాలన క్రింద వున్న 4 కోట్ల తెలుగు ప్రజల యోగక్షేమాలకు ఇది ఆటంకపాతం వంటిది. తాత్కాలిక ఉద్రేకాలు, వాస్తవమైనట్టి లేక పురోజనితమైనట్టి కష్టనష్టాలవల్లకలిగిన శత్రుద్వేషాలు రాజకీయమైన కక్షలు మన మనుగడకు సుప్తుడ్రిగించే విధంగా, మనం కూడుపెట్టి కొమ్మను మనం నరుక్కున్నవి దిగంగా పరిణమించగలవని చెకూడదు. సమైక్య రాష్ట్రం వుంచుకుంటూనే రాజకీయ సమస్యలను పరిష్కారం చేసుకుని, ఈ నిర్ణయాలను అమలు పరచుకోవడం జరిపిన పేమీ కాదు. ముందు తరాల వారి భవిష్యత్తుకు భంగకరంగా వారి శ్రేయస్సుకు ప్రతికూలమైన చర్యల ఫలితాలకూ దుష్ఫరిణామాలకు వారిని గురి చేయడం వారికి ద్రోహం చేయడమే. మనం దురభిమానాలకు శత్రుద్వేషాలకు దాసులమై భారతదేశం రాజకీయ రంగంలో విశేష ప్రాముఖ్యత గల స్థిరత్వం గల ఒక పెద్ద ఏక భాషా రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడం భావ్యం కాదు.

వెనుకబడివున్న ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించి ఏకాగ్రతతో కృషి చేయడమే దీనికి పరిష్కార మార్గమని శ్రీ కె. సి. పంత్ చెప్పిన సలహా యీ సమస్యను సమూలంగా పరిష్కరించగలుగుతుంది. తెలంగాణా అభివృద్ధి విషయంలో ప్రతాక్షంగా శ్రేయం కలుగజేసుకొన్న భారత ప్రభుత్వం ఈ విషయానికి అత్యధిక ప్రాధాన్యం యిచ్చింది. తెలంగాణా అభివృద్ధి కొరకు ప్రభుత్వమంత్రి సూచించిన అష్టసూత్ర ప్రణాళిక అమలు జరిగిన ఫలితంగా పరిస్థితి చాలవరకు మారింది. అటుతర్వాత ప్రాంతీయ సంఘం ఉత్పన్నమవ్వడం, దానికి విశేషాధికారాలు ఇవ్వడం వల్ల ప్రత్యేక రాష్ట్రవాదానికి పుష్టి బలం పూర్తిగా క్షీణించి పోయింది. తెలంగాణా రక్షణలను అమలు పరచడానికి ఉద్దేశించిన ఆందోళన, కార్యక్రమాలకి వ్యాపించిన తప్పుడు ప్రచారం ద్వారా ప్రత్యేక రాష్ట్రం కావాలనే కోరికకు దారి తీసింది. వెనుకబడిన ప్రాంతంలో సహజంగా వుండే విరుద్ధోగసమస్యలు ఆర్థిక ఇబ్బందులు కారణాలుగా ప్రత్యేక రాష్ట్ర వాదనకు అవకాశం కల్పించాయి. నిరుద్యోగాది సమస్యలే లేకుంటే యీ వాదన నిలిచేదికాదు.

రాష్ట్ర రాజధానిగా వున్న హైదరాబాదు తెలంగాణాలో భాగమైనందువల్ల వారికి కొన్ని ప్రత్యేక లాభాలు చేకూరుతాయనే విషయాన్ని తెలంగాణా ప్రజలు మరువరాదు. తెలంగాణా ప్రాంతపు సత్వరాభివృద్ధికి యీ సమస్యకు కీలకంగా కేంద్రంగా వుండడం తెలంగాణాకు వరప్రసాదం వంటిది. ఒక పెద్ద వ్యవస్థ వంతమైన రాష్ట్రానికి ఇది రాజధానిగా వున్నందువల్లనే ఇక్కడ పరిశ్రమలలో రు. 150 కోట్లకు మించి పెట్టుబడి పెట్టడం జరిగింది. కానీ కేవలం వెనుకబడివున్న తొమ్మిది జిల్లాలకు చెందిన నగరమైనందువల్ల కాదు. పెద్ద రాష్ట్రంలోనే ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. చిన్న రాష్ట్రంలో అది సాధ్యం కాదు. రాష్ట్రం చిన్నదైతే ఉద్యోగావకాశాలు కూడా పరిమితంగా ఉంటాయి. పెట్టుబడి కూడా పలచగా వుంటుంది. అల్ప సంఖ్యలో పార్టీల మార్పులు జరిగినా ప్రభుత్వాలు పడిపోకూడా వుంటాయి. కనుక చిన్న రాష్ట్రాలలో అస్థిరత్వం ప్రబలంగా వుంటుంది. పోర్టుఫోలియో శక్తులు, గుత్త పెట్టుబడిదారులు సులభంగా చిన్న రాష్ట్రాలను మింగివేయగలుగుతారు. అందుకే వారు ఎప్పుడూ చిన్న రాష్ట్రాల ఏర్పాటుకే పోరాటం సాగిస్తూ వుంటారు. చిన్న రాష్ట్రాలు బలవంతమైన రాష్ట్రాలుగా వుండలేవు. రాష్ట్రాలు బలహీనంగావున్నప్పుడు కేంద్ర వ్యాపారగుత్తులు ఒత్తిడికి గురి అవుతుంటాయి.

దేశ విభజనకు దారితీసిన మత తత్వం ప్రేరేపించిన ద్విజాతి సిద్ధాంతం స్వభావాన్ని ప్రత్యేక రాష్ట్ర వివాదం కూడా ప్రతిబింబిస్తున్నది. అఖండమైన భారత జాతిలో తలయెత్తిన ద్విజాతి సిద్ధాంతం భారత ఉపఖండపు విభజనకు దారి తీసింది. సామ్రాజ్యవాదుల తత్త్వం కోరిక ఆ విధంగా నెరవేరింది. ఏక భాషా రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసే ప్రత్యేక రాష్ట్ర వాదన కూడా ఇలాంటి దోరణికి చెందినదే. దీనివల్ల ఏ రాష్ట్రానికీ మేలు కలుగదు. విభక్త భారత దేశం ఎలానే యీ వాదన రెండు రాష్ట్రాలనూ బలహీనపరుస్తుంది.

భారతదేశ రాజకీయ చరిత్రలో స్థిరత్వం గలిగిన విస్తృత ఏకభాషా రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడం అత్యంత ప్రాధాన్యంగల చరిత్రాత్మక సంఘటన. 1956 నుంచి మనరాష్ట్రం అనేక రంగాలలో క్లిష్టమైన విధీకరణ సమస్యలను పరిష్కరించుకోవడమే కాకుండా ఆర్థిక ప్రగతి పథంలో అనేక విజయాలు సాధించుకుంటూ ముందుకు నడుస్తున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు. 1956లోని వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి మున్నగు విషయాలకు సంబంధించి 1956లో రాష్ట్రంలో వున్న పరిస్థితులను ఇప్పుడువున్న పరిస్థితులను పోల్చుకున్నట్లయితే రాష్ట్రంలో బహ్మాండమైన అభివృద్ధికరమైన మార్పు వచ్చినదని తేటతెల్లం అవుతుంది. రాష్ట్రంలో ఆయా ప్రాంతాలలోని వనరులను ఆయా ప్రాంతాలకు యావత్ రాష్ట్ర సౌభాగ్యానికి జాగ్రత్తగా వేర్పుతో ఉపయోగించడంవల్లనే ఇది సాధ్యమయింది.

తెలంగాణా ఉద్యోగుల కష్టనష్టాలను తొలగించి వారికి న్యాయం చేకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక వర్యలు తీసుకొంటున్నది. ఈ దృష్టితోనే ప్రభుత్వోద్యోగి నియామకాల విషయంలో ఒక రాష్ట్రంలోని ఒక ప్రాంతానికి సంబంధించిన వారి నివాస సంబంధవలు చెల్లనేరవని సుప్రీం కోర్టు తీర్పు యిచ్చినప్పటికీ, 8వ గ్రూప్ మినిస్టీరియల్ సర్వీసులకు ఉద్యోగులను నియమించుకునే విషయంలో రాష్ట్రప్రభుత్వం వికేంద్రీకరణ విధానం అమలు జరుపుతున్నది. ఇదేవిధంగా సర్వీసుల విలీనీకరణ విషయంలో ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రాంతీయ సర్వీసులను ఏర్పాటు చేసే విషయాలలో కూడా చర్యలు తీసుకుంటున్నది. మిల్కీ నిబంధనలను గురించి హైకోర్టు యిటీవల ఇచ్చిన తీర్పుకు ప్రభుత్వం కట్టుబడి వుంటుందని ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించారు. నిజానికి తెలంగాణా రక్షణల అమలుకు భద్రత చేకూర్చాలన్న ప్రభుత్వ విధానానికి ఈ తీర్పు చాలా సహాయకారిగా వుంది. దీనివల్ల తెలంగాణా ఉద్యోగుల కష్టనిష్ఠూరాలు తొలగిపోవడమేకాకుండా వారిలో కొత్త శ్వాసం ఏర్పడగలదని నిస్సందేహంగా చెప్పవచ్చు. వరప్రసాదగానూనను అవకాశంగల నూతన తకారంభానికి ఇది దోహదకారి అవుతుంది. అందువల్ల ప్రభుత్వోద్యోగులతో సహా ప్రజలందరి శక్తియుక్తులను రాష్ట్రాభివృద్ధికి వినియోగించడానికి చక్కని అవకాశం కలుగుతుంది.

ఇంతవరకు ప్రత్యేక రాష్ట్రాన్ని అభిలషిస్తున్నవారు కూడా దేశ ప్రయోజనాలనూ, తెలంగాణా ప్రజల భవిష్యత్తునూ దృష్టిలో వుంచుకుని, తమ అభిప్రాయాలను గురించి పునరాలోచిస్తూ వుండడం హర్షించదగిన విషయం. వ్యవసాయదారులు, పరిశ్రమలలోనూ యితర రంగాలలోనూ నిమగ్నులై వున్న కార్మికులు, స్వయంగా ఉపాధి కల్పించుకున్న వారూ ఇంకా ఇతరులు అనేక మంది ప్రజలు ప్రభుత్వం తీసుకున్న ప్రలోభివ్యతిరేక చర్యలకు సహకారం ఇస్తూ రాష్ట్ర శ్రేయస్సుకు అనుగుణంగా కృషి చేస్తున్నారు. మత విషయక, భాష విషయక, అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు విశాల రాష్ట్రంలో భద్రత కలిగివున్నామని భావిస్తున్నారు. వెనుకబడి వున్న ప్రాంతాలవల్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి సత్వర ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం అత్యవసరమని యిప్పుడు అందరూ అంగీకరించినదే. నిజమైన కష్టనిష్ఠూరాలను అన్యాయాలను ఎక్కడపున్నాసరే సత్వరంగా తొలగించవలసిందే. 8 కోట్ల తెలుగు ప్రజల భవిష్యత్తు పరస్పర సహకారంలో ముడిపడివుంది. ఉమ్మడి శ్రేయస్సు లక్ష్యంగా అందరూ కలసి కట్టుగా పనిచేయడమే విజ్ఞత అనిపించుకుంటుంది. తెలుగు ప్రజల సమైక్యత ఒక్కటే వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదకారి. తెలుగు ప్రజలందరూ సమైక్యంగా వున్నప్పుడే వారి కీర్తి ప్రతిష్ఠలు అత్యున్నతస్థాయి అందుకొన్నాయనీ, విడిపడిపోయినప్పుడు వారి కీర్తి ప్రతిష్ఠలు సన్నగిల్లాయనీ చరిత్ర మనకు చాటి చెబుతున్నది.

పరిహారం వివాదంపై చర్చ

మైసూరు శాసనసభలో ఉభయ కాంగ్రెస్ పార్టీల

భ్యుల పరస్పర నిందారోపణలు, వాగ్యుద్ధం

బెంగుళూరు, డిసెంబరు 25 : మైసూరు శాసనసభ ప్రత్యేక సమావేశంలో నిన్నమైసూర్—మహారాష్ట్ర సరిహద్దు వివాదానికి సంబంధించిన చర్చ కొలమంత కూడా ఉభయ కాంగ్రెస్ పార్టీల వారు పరస్పరం నిందించుకోడానికే సరిపోయింది.

ఈ పరస్పర దూషణలు ఎంత తీవ్రస్థాయికి చేరుకొన్నాయంటే పి ఎస్ పి వర్గం నాయకుడు శ్రీ ఎస్. శివప్పకు ఒక దశలో చిర్రెత్తుకొచ్చింది. శాసన సభ సమావేశాలను తాత్కాలికంగా నిలిపి వేయాలన్న తన సూచనమనకుకి ఆమోదించివట్లయితే, రాష్ట్రానికి సంబంధించిన అతి ముఖ్యమైన సమస్య మీద రెండు కాంగ్రెస్ వర్గాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగి ఉండేవి కావని ఆయన అన్నారు. రెండు కాంగ్రెసు తగాదాలు రాష్ట్ర ప్రయోజనాలకు ముప్పు కాకూడదని ఆయన చెప్పారు.

మహాజన్ నివేదికను పార్లమెంట్‌కు నివేదించడం మూలంగా ఉత్పన్నమయిన పరిస్థితి గురించి చర్చించడానికి ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ప్రతిపాదించిన తీర్మానం విన్నమైసూరు ఉభయ శాసన సభలో పరిశీలనకు వచ్చింది.

శాసన సభలో తీవ్ర గందరగోళం మధ్య ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ చర్చను ప్రారంభించారు.

ఎగువ సభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే చర్చను ప్రారంభించారు.

శాసన సభలో మహారాష్ట్ర ఏకీకరణసమితి సభ్యులు శ్రీయుతులు పయాలక్, పి. నందిపల్లి, పర్వేశాయ్‌లు సభనుంచి నిష్క్రమించారు. అయితే అభ్యంతరాలను తెల్పిదంద్వారా చర్చను నిరోధించేందుకు గట్టి ప్రయత్నం చేయాలన్న ఉద్దేశంతో వారు తిరిగి సభలోకి వచ్చి కూర్చున్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ పతల్ నాగరాజు మహారాష్ట్ర ఏకీకరణ సమితి అధ్యక్షులతో సంప్రదించి సమస్య పరిష్కారానికి సలహాలు సూచించవలసిందిగా కోరారు.

సరిహద్దు సమస్య రాజకీయమయినదే కాదని, పార్టీ సంబంధమైనదే కాదని, ప్రభుత్వ సంబంధమైనదే కాదని, రాష్ట్రాలకు సంబంధించినసమస్యలని ఆయన చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి ఇంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని గురించి ఆయన వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం తన వాగ్దానాలను విస్మరిస్తూ, అన్యాయాలను తప్పించుకొంటూ మహారాష్ట్ర ఒత్తిడులకు లొంగి పోతున్నదని ఆరోపించారు.

పార్లమెంటు ఆధిక్యతను మైసూరుసవాలు చేస్తున్నదనే విధంగా ప్రచారం జరుగుతోందని, పార్లమెంటు అత్యాధిక్యత గలదన్న పరిస్థితి తామ గుర్తెరిగి ఉన్నామని పార్లమెంటు నిర్ణయాలను ఏ రాష్ట్ర మయినా ఉల్లంఘించడం అంటే అది మహారాష్ట్రే కాని మైసూరు కాదని ఆయన చెప్పారు.

మహాజన్ నివేదిక ఖరారయినదని మహారాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నాయకులతో సహా అందరు నాయకులు పోనీ ఇప్పటికీ ఆ పోనీలకు వారు కట్టుబడి ఉండలేకపోయారని ఆయన అన్నారు.

మహాజన్ నివేదిక ఖరారయినదంటూ అవిభక్త కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయం తీసుకున్నదని, ఆ నిర్ణయం తీసుకోవడంలో ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రి కూడా భాగస్వాములేనని ఆయన చెప్పారు.

ఇప్పుడు ఆ నివేదిక పార్లమెంటు ఆమోదానికి తయారవడమే కాకుండా దానిపై చర్చకు అవకాశం ఉండగలదని సభ్యులకు పోనీ ఇప్పుడు కూడా జరిగిందని ఆయన అన్నారు.

ప్రభుత్వం ఆ విధంగా వారమ పార్లమెంటుకు పంపిన నివేదికను మైసూరుకు ఈ విధంగా మోసమయిన అన్యాయం జరిగిందని శ్రీ పాటిల్ పేర్కొన్నారు. పార్లమెంటు ఆ బిల్లును ఆమోదించడానికి సులభమయిన పద్ధతి ఆ పోనీలకు వారు కట్టుబడి ఉండడమే అని ఆయన అన్నారు.

ఆ పోనీలకు తగినట్లుగా ఆ ప్రాంతాలకు యావత్ రాష్ట్ర సౌభాగ్యానికి జాగ్రత్తగా వేర్పుతో ఉపయోగించడంవల్లనే ఇది సాధ్యమయింది.

తెలంగాణా ఉద్యోగుల కష్టనష్టాలను తొలగించి వారికి న్యాయం చేకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక వర్యలు తీసుకొంటున్నది. ఈ దృష్టితోనే ప్రభుత్వోద్యోగి నియామకాల విషయంలో ఒక రాష్ట్రంలోని ఒక ప్రాంతానికి సంబంధించిన నివాస సంబంధవలు చెల్లనేరవని సుప్రీం కోర్టు తీర్పు యిచ్చినప్పటికీ, 8వ గ్రూప్ మినిస్టీరియల్ సర్వీసులకు ఉద్యోగులను నియమించుకునే విషయంలో రాష్ట్రప్రభుత్వం వికేంద్రీకరణ విధానం అమలు జరుపుతున్నది. ఇదేవిధంగా సర్వీసుల విలీనీకరణ విషయంలో ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రాంతీయ సర్వీసులను ఏర్పాటు చేసే విషయాలలో కూడా చర్యలు తీసుకుంటున్నది. మిల్కీ నిబంధనలను గురించి హైకోర్టు యిటీవల ఇచ్చిన తీర్పుకు ప్రభుత్వం కట్టుబడి వుంటుందని ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించారు. నిజానికి తెలంగాణా రక్షణల అమలుకు భద్రత చేకూర్చాలన్న ప్రభుత్వ విధానానికి ఈ తీర్పు చాలా సహాయకారిగా వుంది. దీనివల్ల తెలంగాణా ఉద్యోగుల కష్టనిష్ఠూరాలు తొలగిపోవడమేకాకుండా వారిలో కొత్త శ్వాసం ఏర్పడగలదని నిస్సందేహంగా చెప్పవచ్చు. వరప్రసాదగానూనను అవకాశంగల నూతన తకారంభానికి ఇది దోహదకారి అవుతుంది. అందువల్ల ప్రభుత్వోద్యోగులతో సహా ప్రజలందరి శక్తియుక్తులను రాష్ట్రాభివృద్ధికి వినియోగించడానికి చక్కని అవకాశం కలుగుతుంది.

ఇంతవరకు ప్రత్యేక రాష్ట్రాన్ని అభిలషిస్తున్నవారు కూడా దేశ ప్రయోజనాలనూ, తెలంగాణా ప్రజల భవిష్యత్తునూ దృష్టిలో వుంచుకుని, తమ అభిప్రాయాలను గురించి పునరాలోచిస్తూ వుండడం హర్షించదగిన విషయం. వ్యవసాయదారులు, పరిశ్రమలలోనూ యితర రంగాలలోనూ నిమగ్నులై వున్న కార్మికులు, స్వయంగా ఉపాధి కల్పించుకున్న వారూ ఇంకా ఇతరులు అనేక మంది ప్రజలు ప్రభుత్వం తీసుకున్న ప్రలోభివ్యతిరేక చర్యలకు సహకారం ఇస్తూ రాష్ట్ర శ్రేయస్సుకు అనుగుణంగా కృషి చేస్తున్నారు. మత విషయక, భాష విషయక, అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు విశాల రాష్ట్రంలో భద్రత కలిగివున్నామని భావిస్తున్నారు. వెనుకబడి వున్న ప్రాంతాలవల్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి సత్వర ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం అత్యవసరమని యిప్పుడు అందరూ అంగీకరించినదే. నిజమైన కష్టనిష్ఠూరాలను అన్యాయాలను ఎక్కడపున్నాసరే సత్వరంగా తొలగించవలసిందే. 8 కోట్ల తెలుగు ప్రజల భవిష్యత్తు పరస్పర సహకారంలో ముడిపడివుంది. ఉమ్మడి శ్రేయస్సు లక్ష్యంగా అందరూ కలసి కట్టుగా పనిచేయడమే విజ్ఞత అనిపించుకుంటుంది. తెలుగు ప్రజల సమైక్యత ఒక్కటే వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదకారి. తెలుగు ప్రజలందరూ సమైక్యంగా వున్నప్పుడే వారి కీర్తి ప్రతిష్ఠలు అత్యున్నతస్థాయి అందుకొన్నాయనీ, విడిపడిపోయినప్పుడు వారి కీర్తి ప్రతిష్ఠలు సన్నగిల్లాయనీ చరిత్ర మనకు చాటి చెబుతున్నది.

దినఫలం

మాతవ వ్యవహారాలకు: డిశంబరు 26 శనివారం సాయంత్రం గం. 7.30 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 7.2వరకు నక్షత్రం మంచిది తరువాత మంచిదికాదు. 27 ఆదివారం తిథిమంచిది కాదు. సాయంత్రం 6.18 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. ప్రయాణాలకు: డిశంబరు 26 శనివారం సాయంత్రం 7.30 వరకు తిథిమంచిది. తరువాత మంచిది కాదు. సాయంత్రం 7.2 వరకు నక్షత్రం మంచిది (అమృతయోగం మంచిది) తరువాత సామాన్యం (మరణయోగం మంచిదికాదు) 27 ఆదివారం తిథిమంచిదికాదు. సాయంత్రం 6.18 వరకు నక్షత్రం సామాన్యం (కాలయోగం మంచిదికాదు) తరువాత మంచిది సిద్ధయోగం మంచిది) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదిన ఫలం : డిశంబరు 26—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో కొన్ని పనులు నులువుగా నెరవేరినా, మరి కొన్నింటిలో క్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో విజయం వస్తుంది. ఉద్యోగంలో మార్పులు నిమిత్తం ప్రయత్నం చేయడానికి ఇది సమయం కాదు. మీకు ముందుగా ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్య సూచనలు ఉన్నాయి. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. విద్యార్థులు (క్రమశిక్షణ కల్గిన విద్యార్థులు కావచ్చును.

26.12.70 శనివారం

శ్రీ సం. 1892 పుష్య మాసం. 5

మేషం

లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఉద్యోగంలో యెవరినీ విశ్వసించగడం తగదు. ఆరోగ్యం బాగా ఉండదు ఆందోళన కలుగుతుంది. భరణి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సాటివారితో గౌరవం లభిస్తుంది. కృత్తిక నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మిథునం

వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. కొన్ని వ్యవహారాల్లో మీకు అవసరమైన సందేహాలు కలుగుతాయి. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది. ఆర్ద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అ

సాంఘిక చట్టాలపై కోర్టుల వైఖరి

కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి శంకరానంద్ వాఖ్య

బెంగుళూరు, డిసెంబరు 25 : న్యాయస్థానాలు సాంఘిక చట్టాలపై తీర్పు యిచ్చేటప్పుడు కేవలం చట్టసంబంధమైన దృష్టితోనే ఉండకూడదని కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. శంకరానంద్ నేడు ఇక్కడ అన్నారు.

ప్రజలకు సాంఘిక, ఆర్థిక న్యాయం సమకూర్చే విధంగా న్యాయ స్థానాలు రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించాలనికూడా ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాలు ఇటీవల యిచ్చిన కొన్ని తీర్పులను ప్రస్తావించి రాజ్యాంగ నిర్మాతలు ప్రజలకు సాంఘిక ఆర్థిక, రాజకీయ న్యాయం సమకూర్చాలని రాజ్యాంగ పీఠికలో సూచించి, ప్రజాస్వామిక సామ్యవాదాన్ని నిర్దేశించారని, సుప్రీంకోర్టు రాజ్యాంగ నిబంధనలను వ్యాఖ్యానించడంలో ఈ విషయాన్ని నిమ్మరించకోందని శ్రీ శంకరానంద్ అన్నారు.

ఆస్తి కలిగి ఉండడానికి సంబంధించిన ప్రాథమిక హక్కుల జోలికి పోయే చిలు లేక పోతే, రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంటు ఏదో ఒక ఏర్పాటుచేయాలని ఆయన తెలిపారు.

అవరిమితమైన ఆస్తి కలిగి ఉండేందుకు ప్రాథమికహక్కు ఉన్నదన్న కట్టు కథను విచ్ఛిన్నం చేసేందుకు ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా మధ్యంతర ఎన్నికల ద్వారా కాపాడ్డ ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలి. రాజ్యాంగానికి అవసరమైన సవరణలు కూడా చేయాలి అని ఆయన వివరించారు.

ఇది తమ వ్యక్తిగత అభిప్రాయాలని ఆయన స్పష్టం చేశారు.

మా పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేటికి స్థానం ఉంటుందో ఉండదో కూడా చెప్పలేను అని శ్రీ శంకరానంద్ వివరించారు.

పార్లమెంటును రద్దు చేసి, మధ్యంతర ఎన్నికలు జరపాలని కొత్త కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలో మొదట సూచించింది తామేనని శ్రీ శంకరానంద్ తెలిపారు.

మధ్యంతర ఎన్నికలు జరిగితే మా పార్టీకి అనుకూలంగా ఉన్న పరిస్థితులేవిటని ప్రశ్నించగా, శ్రీమతి గాంధీకి జనసామాన్యం మద్దతు ఉండటమే అమెకు గొప్ప బలం అని ఆయన సమాధానం చెప్పారు.

స్వప్రయోజనపరులు డబ్బు సంచుల అండతో సామ్యవాదానికి అడ్డు వస్తున్నారన్న మాట్టుకు ప్రజలకు కలిగిందని, ప్రస్తుత సమాజాన్ని శాంతియుత, ప్రజాస్వామిక, రాజ్యాంగబద్ధమైన పద్ధతులలో సమానతతో కూడిన సామాజిక వ్యవస్థగా మార్చివేసే కార్యసాధనాలు శ్రీమతి గాంధి మినహా మరే నాయకులకు లేవని ఆయన అన్నారు.

లైడెబర్గ్ (ట్రాన్స్‌వాల్) డిసెంబరు 24: కడచిన 24 గంటలలో రెండు బస్సు ప్రమాదాలలో 19 మంది ఆఫ్రికన్లు మరణించారు.

ఒక బస్సు గియానివద్ద మొటాటోసి నదిలో పడిపోయి 8 మంది ఆఫ్రికన్ స్త్రీలు, పిల్లలు మునిగిపోయారు.

మరొక బస్సు ఒక కారుతో ఢీకొని నది గట్టు మీదనుంచి దొర్లి పడినందున 11 మంది చనిపోయారు. 40 మంది ఆఫ్రికన్లు గాయపడ్డారు.

సామర్లకోట టీచర్ నిరాహారదీక్ష విరమణ

కాకినాడ, డిసెంబరు 25 : సామర్లకోట మునిసిపల్ ఉపాధ్యాయులు 17 రోజుల పాటు చేసిన జట్కువారి నిరాహారదీక్షను పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి యిచ్చిన హామీని పురస్కరించుకొని మొన్న 21న చేసిన విరమించారు.

సామర్లకోట మునిసిపల్ ఉపాధ్యాయుల కార్యావరణ సంఘం అధ్యక్షుడు శ్రీ బి.వి. సుబ్బారావు నిరాహారదీక్ష చేస్తున్నవారికి నిమ్మరసం యిచ్చారు. సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు.

అంతకుముందు ఉపాధ్యాయుల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఉపాధ్యాయుల జీతాలను చెల్లించగలమని పురపాలక సంఘాధ్యక్షుడు హామీ ఇవ్వడంతోపాటు, తమ యిబ్బందులు ప్రభుత్వ దృష్టికి వెళ్లాయని పేర్కొంటూ ఒక తీర్మానం ఆమోదించారు. సామర్లకోట మునిసిపాలిటీకి ప్రభుత్వం ఇంతవరకు రూ. 25 వేలను మంజూరు చేసింది. త్వరలోనే ఇంకా ఎక్కువ నిధులు రాగలవని పురపాలకసంఘం ఆశిస్తోంది. ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించడానికి పై మొత్తం సరిపోకపోయినప్పటికీ ఉపాధ్యాయుల వేతనాలను చెల్లించివేయగలమని పురపాలక సంఘాధ్యక్షుడు హామీ యిచ్చారని, అందుచేత సమ్మెను తాత్కాలికంగా విరమించామని ఉపాధ్యాయుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

70-71 జాతీయ బుణ స్కాలర్‌షిప్‌లు

జనవరి 31లోగా దరఖాస్తు: విద్యాశాఖ డైరెక్టర్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 25: ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతంలో ఎస్. ఎస్. సి, హెచ్. ఎస్. సి., ఎం. ఎస్. ఎం. పి., పి. యు. సి., బి. ఎ., బి. ఎస్‌సి., బి. కాం., ఎం. ఎ., ఎం. కాం., ఎం. ఎస్‌సి., పరీక్షల్లోగాని వాటితో సమానమైన పరీక్షల్లోగాని సగటున 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై, 1970—71లో ఏదో ఒక కళాశాలకు దరఖాస్తు చేసి ఉన్నత విద్యనభ్యసించగోరేవారు జాతీయ బుణస్కాలర్ షిప్పుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ ప్రకటించారు.

దరఖాస్తులను అన్ని వివరాలతో పూర్తి చేసి, ఆయా విద్యా సంస్థల అధికారుల ద్వారా జనవరి 31 లోగా విద్యాశాఖ డైరెక్టర్ (హైదరాబాద్)కు అందేట్లు పంపవలసి వుంటుంది. వృత్తి కళాశాలల్లో చేరగోరేవారు ఆ కళాశాలల్లో చేరిన పదిరోజుల్లోగా దరఖాస్తులు పంపవచ్చు.

గడువుదాటిన తర్వాత వచ్చిన దరఖాస్తులు అసంపూర్తిగా వున్న దరఖాస్తులు ఆమోదించబడవు. దరఖాస్తు పత్రాలను విద్యా సంస్థల అధికారులనుంచి గాని, 40 పైసల స్టాంపులు అతికించిన చిరునామాగల కవరు పంపి విద్యాశాఖ డైరెక్టర్ నుంచిగాని పొందవచ్చును.

—:o:—

పిడతల రంగారెడ్డి 27న ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 25: ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి డిసెంబరు 27న విమానంలో ఢిల్లీవెళ్లి డిసెంబరు 28 నుంచి జనవరి 1 వరకు జరిగే కామన్వెల్త్ సభాపతులు, సభాధ్యక్షుల రెండవ మహాసభలో పాల్గొంటారు. జనవరి 2న ఆయన విమానంలో హైదరాబాద్ తిరిగి వస్తారు.

రాష్ట్రంలోని పాలిటెక్నిక్‌లలో మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సు

వచ్చే ఏడాది నుంచి 3 సంస్థల్లో అమలు : సాంకేతిక శాఖ డైరెక్టర్ దాస్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 25 : రాష్ట్ర పాలిటెక్నిక్ సంస్థల్లో మెకానికల్ ఇంజనీరింగ్ అభివృద్ధికి సంబంధించిన సవరించబడిన బోధన ప్రణాళికలను, కొద్దిపాటి మార్పులతో పాలిటెక్నిక్ బోధన ప్రణాళికా సవరణ సంఘం ఆమోదించింది.

అమెరికన్ నిపుణుడు ప్రొఫెసర్ పిల్లీ అన్‌వార్ ఈ ప్రణాళికలను తయారు చేశారు. వాషింగ్టన్‌లోని నేషనల్ సైన్స్ ఫౌండేషన్ ఆయనను పంపించింది. పాలిటెక్నిక్‌లలో శిక్షణ పొందినవారు రాష్ట్రంలోని పరిశ్రమలకు ఉపయోగపడేందుకుగాను, రాష్ట్రంలోని పరిశ్రమలకు సంప్రదించి ఆయన పాఠ్య ప్రణాళికను సవరించారు.

రాష్ట్రంలోని మూడు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో వచ్చే విద్యా సంవత్సరంనుంచి ప్రయోగాత్మక ప్రాతిపదికపై ఈ కొత్త ప్రణాళిక ప్రవేశపెట్టబడుతుందని, సాంకేతిక విద్యా డైరెక్టరు డాక్టర్ డి. ఆర్. దాస్ ఇక్కడ తెలియ జేశారు. ఈ కోర్సు మూడు సంవత్సరాలుంటుందని ఆయన చెప్పారు.

ఈ ప్రయత్నంఫలితాలను చూచిన తర్వాత, ఈ పాఠ్య ప్రణాళికను రాష్ట్రంలోని ఇతర పాలిటెక్నిక్‌లకు విస్తరించే విషయమై ప్రభుత్వం ఒక నిర్ణయం చేస్తుంది.

రాష్ట్రంలోని ప్రాథమిక, సెకండరీ, స్కూళ్లలోని ప్రయోగశాలలకు సరఫరా చేయు దానికి మెరుగైన, చౌక అయిన పరికరాలను ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ఉత్పత్తి చేయడానికి నేషనల్ సైన్స్ ఫౌండేషన్ ఒక ప్రాజెక్టు చేపట్టింది, డాక్టర్ దాస్ తెలిపారు.

నేషనల్‌సైన్స్‌ఫౌండేషన్ జనవరినెల మధ్య కాలంలో ఒక అమెరికన్ నిపుణుడిని హైదరాబాద్ పంపుతుందని, ఆయన పిల్లోడునేలల పాటు రాష్ట్రంలో వుంటారని, డాక్టర్ దాస్ చెప్పారు.

పాలిటెక్నిక్‌లు శాస్త్రీయ పరికరాలు, ఉత్పత్తి చేయడానికి విడిభాగాలు యంత్రాలుగాని, వస్తువులుగాని అవసరంలేదని, ఆయన అన్నారు చౌకయిన సామగ్రిమాత్రమే వినియోగించబడుతుందని ఆయన చెప్పారు.

—:o:—

రామచంద్రపురం భారీ విద్యుత్ కర్మాగారం

మొదటి ఎగుమతులు

హైదరాబాద్, డిసెంబరు 25 : రామచంద్రపురం భారీ విద్యుత్‌కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ యంత్రాల ఎగుమతికి మొదటి బేరం లభించింది.

66 కె. వి. మీనికుడ్ ఆయిల్ బ్రేకర్ యంత్రానికి మాల్టా నుంచి ఆర్డర్ వచ్చింది. ఇది చాలా ప్రాధాన్యంగల ఆర్డర్ అని భావిస్తున్నారు. అంతర్జాతీయమైన పోటీనెదుర్కొని ఆఫ్రికన్ మార్కెట్‌లో ప్రవేశించగలగడం విశేషం.

—:o:—

మైనారిటీస్ అండ్ లేబర్ పార్టీ రాష్ట్ర కార్య వర్గ సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 25: మైనారిటీస్ అండ్ లేబర్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం 1971 జనవరి 6వ తేదీన కడపలో జరుగుతుంది. సమావేశానికి జనాబ్‌సయ్యద్‌అస్కరీహుసేన్ అధ్యక్షత వహిస్తారు. పార్టీ నిర్మాణ కార్యక్రమ విషయాలతోపాటు పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికలు జరిగేటట్లైతే పార్టీ తరఫున అభ్యర్థులను పోటీజేర్చే విషయమై గూడా పార్టీ చర్చిస్తుంది. రానున్న సాధారణ ఎన్నికల్లో ఇతర వాదులతోలో కలిసి ఐక్య సంఘటన ఏర్పాటు చేసే విషయమై గూడ కమిటీ చర్చిస్తుంది.

కామన్వెల్త్ విచ్ఛిత్తి నివారణ మార్గం : నాయకుల అన్వేషణ

బ్రిటిష్ ప్రధాని హీత్ వైఖరి మారకుంటే విచ్ఛిత్తి తప్పదని పరిశీలకుల విశ్వాసం

లండన్, డిసెంబరు 25 : దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరాపై ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించి, కామన్వెల్త్ విచ్ఛిన్నం కాకుండా కాపాడడానికి ఒక రాజీ మార్గం కోసం కామన్వెల్త్ ప్రభుత్వాల నాయకులు తీవ్రంగా అన్వేషణ జరుపుతున్నారు. కామన్వెల్త్‌లో మొత్తం 31 దేశాలకు సభ్యత్వం ఉన్నది.

వర్ణ విచక్షణ పాటించే దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ఆయుధాల విక్రయాన్ని బ్రిటన్ తిరిగి ప్రారంభించే అవకాశం వచ్చే నెల సింగపూర్‌లో జరుగనున్న కామన్వెల్త్ అధినాయక సభలో ప్రముఖంగా ప్రస్తావనకు రాగలదు.

కామన్వెల్త్ మనుగడ, ఈ చర్చ పై ఆధారపడి ఉంటుంది. దక్షిణాఫ్రికాకు ఆయుధాల విక్రయాన్ని తిరిగి ప్రారంభించడం విషయంలో కామన్వెల్త్‌లోని అభ్యర్థిక దేశాలు బ్రిటన్‌ను వ్యతిరేకిస్తున్నాయి.

ఆయుధాల విక్రయం గురించి బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ తన వైఖరిని మార్చుకునేలా చేయక పోతే, కామన్వెల్త్ విచ్ఛిత్తికి అధ్యక్షత వహించిన బ్రిటిష్ నాయకునిగా ఆయనే చరిత్రలో నిల్చి పోగలరని, యిక్కడి రాజకీయ పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా కార్యక్రమాన్ని బ్రిటన్ అమలు పర్చినట్లయితే, తాము కామన్వెల్త్ నుంచి వెళ్లిపోగలమని, పెక్కు మంది ఆఫ్రికన్ ప్రభుత్వాల నాయకులు యీ వరకే స్పష్టం చేసివున్నారు.

ఆయుధాల విక్రయాన్ని గురించి బ్రిటిష్ మంత్రివర్గం యింకా ఒక నిర్ణయానికిరావట్లు కనిపిస్తున్నది. శ్రీ హీత్ కామన్వెల్త్ సభకు ముందుగాని, సభలోగాని తమ ప్రభుత్వ విధ్లయాన్ని ప్రకటించక పోవచ్చు. ఆయుధాల విక్రయంపై శ్రీ హీత్ పునరాలోచన చేయగలరని, విమర్శకులు ఆశిస్తున్నారు.

గౌరవ ప్రదమైన ప్రత్యామ్నాయం ఉన్నదని, ఆయనను నమ్మించడమే పెద్ద ప్రశ్న అని అభిజ్ఞ వర్గాల వారు అన్నారు.

సింగపూర్ సభలో ఘర్షణ ఏర్పడకుండా మూసేందుకుగాను, దక్షిణాఫ్రికా చుట్టుగల సముద్ర మార్గాలలో సోవియట్ ప్రమాదాన్ని హిందూమహాసముద్రంలో భద్రతను మదింపు చేయడానికి రక్షణ మంత్రులు, లేదా సేనాధుల సమావేశం ఏర్పాటు చేయడానికి సింగపూర్ సభలో అంగీకారానికి రావాలని మరొక సూచన వచ్చింది. యుద్ధ నౌకలు విమాన వాహక నౌకలు మొదలైనవి దక్షిణాఫ్రికాకు సరఫరా చేయడానికి ఈ ప్రమాదమే ప్రధాన కారణమని బ్రిటిష్ ప్రభుత్వం పెక్కు చెప్పి ఉన్నది. కాని ఆఫ్రికన్ ప్రభుత్వాలు ఈ వాదాన్ని అంగీకరించడంలేదు.

—:o:—

తెలంగాణా నాయకుల విడుదల

నగర 8వ మెజిస్ట్రేటు తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 25 : ప్రత్యేక తెలంగాణా ఆందోళన సందర్భంగా తెలంగాణా నాయకులు దుర్వర్తనాలు మొదలయిన నేరాలు చేయలేదని, వారిని వదలివేస్తూ, నగర 8వ మెజిస్ట్రేటు శ్రీ రామకృష్ణారెడ్డి తీర్పునిచ్చారు.

నిందితులైన శ్రీ వెంకటేశ్వరరావుయాదవ్ దంపతులు, శ్రీమతి శాంతాబాయ్ తెల్పల్లికార్, శ్రీమతి బిల్‌గామి, శ్రీ మునిరుద్దీన్, శ్రీ హిరాలాల్, మరి ఇద్దరు మూడు వందల మందిని పోగు చేసి, గుల్జార్‌హౌస్ సమీపాన నిషేధపుటుత్తర్వులను ధిక్కరించి అక్రమంగా సమావేశమైనారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. పోలీసులు తమ విధిని నిర్వహించడానికి వారు అవరోధం కలిగించారని, రాళ్ళు మొదలైనవి విసిరి పోలీసులను గాయపర్చారని, ప్రాసిక్యూషన్ పేర్కొన్నది.

నుంబ్రాయులు నేరం చేసినట్లు ప్రాసిక్యూషన్ రుజువు చేయలేకపోయిందని మేజిస్ట్రేటు తమ తీర్పులో పేర్కొన్నారు.

నిందితుల తరఫున శ్రీ శర్మ వాదించారు.

—:o:—

రు. 65 లక్షలు లాటరీ బహుమతులు : మద్రాసు ప్రభుత్వం ప్రకటన

మద్రాసు, డిసెంబరు 25: మకర సంక్రాంతికి ప్రత్యేకంగా తమిళనాడు ప్రభుత్వం లాటరీ నడుపదల్చుకున్నది. ఈసారి 30లక్షల రూపాయలు అదనంగా బహుమతులను ప్రకటించింది. మామూలు ఒక్కో సీరీస్‌కు వున్న మూడున్నర లక్షల బహుమతులతో పాటు అదనపుబహుమతులు కూడా వుంటాయి. సంక్రాంతి కానుకలుగా మొదటి బహుమతి 10 లక్షల రూపాయలు, రెండు ప్రత్యేక రెండవ బహుమతులు 5 లక్షలు. ఒక్కొక్కటి మూడు లక్షల వంతున 5 మూడవ బహుమతులు వుంటాయి. టిక్కెట్టు ధర 2 రూపాయలు. మామూలుగా వుండే బహుమతులు ఎలాగూ వుంటాయి.

శ్రీనగర్, డిసెంబరు 25: భారత నాయకులు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ జమ్మూ, కాశ్మీర్ ప్రజలప్రయోజన నిర్మయ పాకిస్థాన సాధించడం కోసం తాము పోరాటం సాగించగలమని సేకీఅబ్దుల్లా నేడు చెప్పారు.

ఇక్కడకు 34 మైళ్ళదూరంలోనున్న సోపోర్‌లో ఒకప్రార్థన సమావేశంలో మాట్లాడుతూ నాయకులు చేసే హెచ్చరికలకు తాను ఎన్నడూ భయపడబోనని, ప్రాణత్యాగమైనా సరే సిద్ధపడి స్వయం నిర్ణయ హక్కుకోసం పోరాటంకొనసాగిస్తామని అబ్దుల్లా పేర్కొన్నారు.

ఎస్. ఎస్. పి. లో చీలిక నివారణ

పూనా, డిసెంబరు 25 : శ్రీ కర్పూరీఠాకూర్ వీరోరు ముఖ్యమంత్రి పదవిని స్వీకరించడంతో, అఖిలభారత యుక్త సోషలిస్టుపార్టీ కార్యకర్తలలో విప్లవగలదని అందరూ భావించిన చీలిక నివారణ జరిగి నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

పార్టీలో శ్రీ రాజనారాయణ్ అధ్వర్యాన ఒక వర్గం, శ్రీ ఎస్.ఎం. జోషి నాయకత్వాన మరొక వర్గం ఉన్నాయి. జనసంఘం, తదితర మితవాద పక్షాలతో కూడిన సంయుక్త విధాయకదళ్ మంత్రివర్గములో ఎస్.ఎస్.పి. చేరాలా లేదా అనే విషయమై ఈ రెండు వర్గాల మధ్య అభిప్రాయభేదాలు ఉన్నాయి. శ్రీ మధులిమాయే, శ్రీ పెర్నాల డెజల మద్దతుతో శ్రీ రాజనారాయణవర్గం వారు, సంయుక్త విధాయకదళ్‌లో తాము భాగస్వాములు కావాలని కోరుతున్నారు. శ్రీ రామానందతివారి మద్దతుతో శ్రీ జోషి వర్గం దానిని వ్యతిరేకిస్తున్నది. అయితే ప్పుడు శ్రీ తివారీ తానుగా బిహారు మంత్రి వర్గంలో చేరడంతో, వచ్చేవారం ఇక్కడ జరుగనున్న పార్టీ జాతీయ మహాసభలో ఈ రెండు వర్గాల మధ్య రాగలదని భావించిన బలాబలాల ప్రదర్శనకు అవకాశం లేకుండా పోయిందని అంటున్నారు.

అయితే గత నిదారి సోనపూర్‌లో జరిగిన పార్టీ జాతీయ మహాసభలో ఆమోదించిన కాంగ్రెసు వ్యతిరేక విధానతత్వం మాత్రం సంయుక్త సోషలిస్టుపార్టీలో ఇంకా యథాతథంగానే ఉండిపోయింది.

జనసంఘం అధ్యక్షుని ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా వాటిని రద్దు చేశారు. పార్లమెంటులో వీటి రద్దుపై తిరిగి బిల్లు ప్రతిపాదించటమే ప్రధాని అనుసరించవలసిన ప్రజాస్వామ్య పద్ధతి అని ఆయన అన్నారు.

భూసంస్కరణల అమలులో ప్రభుత్వం విఫలమైంది. ఇతోధిక ఉద్యోగావకాశాలు కల్పించటంలో, నిర్బంధ విద్య విధానంలమలు జరుపటంలో ప్రభుత్వం విఫలమైంది. దేశాన్ని వినాశకర స్థితికి ప్రభుత్వం తీసుకు వచ్చింది. రక్షణకు, అభివృద్ధికి ఆటంబాంబును తయారు చేయాలి. వోటింగ్ వయోపరిమితి తగ్గించాలి. ప్రాథమిక హక్కులలో పని హక్కును చేర్చాలి, అని శ్రీ రాజపేయీ కోరారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన ముస్లిం మహాసభకు శ్రీబాజపేయీ తమ్రపసంగంలో ప్రస్తావించినట్లు జనసంఘం పాలక్యం పెరుగుతున్నందున యిటీవల ముస్లిం మత తత్వంలో ఉద్భవం కానవస్తున్నదని చెప్పే వారికి ఢిల్లీ ముస్లింసభ కనువిప్పు వంటిదని పేర్కొన్నారు.

మతతత్వం గురించి గొంతులు చించుకుని అరుస్తున్న వారే ముస్లిం మతతత్వానికికొత్తగా గౌరవం కట్టబెడుతున్నారు అని ఆయన నిశితంగా విమర్శించారు.

ప్రధానికి జె. బి. కృపలానీ సూచన

బొంబాయి, డిసెంబరు 25 : లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరుపాలని ప్రధాని భావిస్తే లూ అంతకంటే చర్చ జరిపి తమ మెజారిటీని పరీక్షించుకోవటానికి వెంటనే లోక్‌సభ ప్రత్యేక సమావేశం జరుపటం అవసరమని పార్లమెంటు సభ్యుడు శ్రీ జె. బి. కృపలానీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాని కోరితే ఆ కోర్కెను రాష్ట్రపతి అంగీకరించటమే న్యాయం. పైనారిటీ ప్రభుత్వానికి ప్రధాని నాయకత్వం వహిస్తుండటం సుస్పష్టమైన అంశం. సి. పి. ఐ. మిస్లింలీగ్, డి. ఎం. కె. మరి కొందరు ఇండిపెండెంట్లు, మద్దతునిచ్చిన సభలో ప్రభుత్వం మెజారిటీని తెచ్చుకుంటున్నది. అయితే యీ పార్టీలు ప్రధానికి కొన్ని అంశాలకే మద్దతును యిస్తున్నాయి. మధ్యంతర ఎన్నికల విషయంలో యీ పార్టీలు ప్రధానిని బలపరుస్తాయనటం నండిపోవ్వడమే అని శ్రీ కృపలానీ అన్నారు.

లోక్‌సభలో మాత్రమే దీనిని పరీక్షించడానికి వీలున్నదని, శ్రీ కృపలానీ అన్నారు. లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరగాలని ఆమె కోరినట్లయితే, పార్లమెంట్ రద్దు సమస్యపై తన మెజారిటీ బలాన్ని పరీక్షించడం కోసం లోక్ సభ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం సముచితంగా వుండగలదని ఆయన పేర్కొన్నారు.

లోక్‌సభకు తరిగి ఎన్నికలు జరిపితే పశ్చిమబెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలు అనివార్యమైతే అవి మరింత వివాదకరం కాగలదని ఆయన హెచ్చరించారు.

పశ్చిమబెంగాల్‌లో ఒక రోజు బంద్‌జరుపడానికి మార్క్సిస్టులు యిటీవల విజ్ఞప్తి చేసినప్పుడు భయభ్రాంతి కలిగించే కార్యకలాపాలు పల్లపర్తకంపూర్తిగా నిల్చివేయబడడం మనం చూశామని, శ్రీ కృపలానీ అన్నారు. ప్రజలు కోపినందువల్లగాక, భయభ్రాంతులైనందు వల్ల రాష్ట్రంలో ప్రజాజీవితం స్తంభించి పోయిందని, ఆయన పేర్కొన్నారు.

ఆస్తిహక్కు రక్షణ

రాజ్యాంగరీత్యా తగదని కేంద్రమంత్రి వాదన

కొచ్చిన్, డిసెంబరు 25: భారత రాజ్యాంగంలోని ప్రాథమిక స్వత్వాల అధ్యాయం నుంచి ఆస్తి హక్కులను సంబంధించిన మాత్రాన్ని తొలగించాలని కేంద్ర లెజిస్లేటివ్ వ్యవహారాల శాఖలో సహాయమంత్రి శ్రీ వి.సి. శుక్లా వేదిపుల గట్టిగా వాదించారు.

కలా చేసినప్పుడు, బస్తీల అభివృద్ధికైన గరిష్ఠ పరిమితి వంటి అభ్యుదయకరమైన పెక్కు శాసనాలు, గుత్త స్వామ్యాన్ని నిరోధించడానికి ఉద్దేశించే పెక్కు ఇతర చట్టాలు వంటి వాని ద్వారానే దేశాన్ని ఆర్థికాభివృద్ధి పథంలో ముందుకు తీసుకు పోవచ్చునని కూడా శ్రీ శుక్లా నేడిచ్చిన కొత్త కాంగ్రెసు యువ జనకార్యకర్తల సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

పెక్కు దేశాల రాజ్యాంగాలలో ఆస్తి హక్కు అనే దానిని ప్రాథమిక స్వత్వంగా పరిగణించడం జరుగలేదని, నాక్, సభ, సంఘ వగైరా స్వాతంత్ర్యాలను మాత్రమే ప్రాథమిక హక్కులుగా పరిగణించారని శ్రీ శుక్లా వివరించారు.

దేశంలో సాధారణ ఎన్నికల వెంటనే జరిగినా, లేక 1972 లో జరిగినా, తమ పార్టీకి మూడింట రెండు వంతుల బలం ప్రజల నోటుద్వారా వచ్చినప్పుడు, తమపార్టీ ప్రభుత్వం అభ్యుదయకరమైన విధానాలను అనుసరించగలదని, అందుకు రాజ్యాంగరీత్యా ఉన్న అవరోధాలను దానిని సవరించడం ద్వారా తొలగించగలదనికూడా శ్రీశుక్లా స్పష్టంచేశారు.

ప్రకటన

వంద్రాయనిబట్టి మెట్రో రిఫ్యూజీ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ గ్రూప్ సెంటర్‌తో సాధారణముగా ప్రతి మంగళ, గురువారములలో 10-30 గంటలకు నిరోజిబిల్ రిక్రూట్‌మెంట్/భర్తీచేయుట జరుపబడును. కాని 7 జనవరి 1971 వరకు రిక్రూట్‌మెంట్ (గలవు దినములలో తప్ప) ప్రతి రోజును జరుపబడును.

తగిన అర్హత గలవారు, కానిస్టేబిల్‌గా భర్తీ కాదలచిన వారు పరి సొంత ఖర్చులో రిక్రూట్‌మెంట్‌సర్కిల్ హాజరు కాకచ్చును.

అర్హతలు

1. ఎత్తు — 5.7"
2. ఛాతి— 31½"—33½"
3. వయస్సు—18—23సంవత్సరములు
4. కంటి దృష్టి— రెండు కళ్ళు 6/6
5. విద్య— కనీసం 6 వ తరగతి లో అయి వుండవలెను.

ధృడకాయులు, తెలివితేటలు మంచి నడతగలవారుగా వుండవలెను. పెట్టికలో పరిజ్ఞానం గల వారికి ఎత్తు వయస్సులో కొంత తగ్గించే అవకాశము అభించును. భర్తీ అయిన వారు యావద్భారతమంతట ఏదేశాలయందు నౌకరీ చేయుటకు సంసిద్ధులై యుండవలెను. జీతము యితర వివరములకై కమాండెంట్ (గ్రూప్ సెంటర్ సి.ఆర్. పి. హైద్రాబాద్) వారిని కలుసుకోవలెను లేదా వ్రాసి తెలుసుకొనవలెను.

స్వేందర్ యస్ రాహ్రి
డిప్యూటి యిన్‌స్పెక్టర్ జనరల్,
సి. ఆర్. పి., హైద్రాబాద్.

వర్డియుట్ ఫ్యాక్టరీ,

అరువంకాడు (నీలగిరీస్)

ఒక ఫిట్టర్ ఎలక్ట్రిషన్ మరి ఉద్యోగమునకు జనరల్ మెడిసిన్, క్వాయిట్ ఫ్యాక్టరీ అరువంకాడు (భారత ప్రభుత్వ రక్షణ శాఖ యాజమాన్యం) వారికి దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు స్కేలు రు. 140—5—180 మరియు అలవెన్సులు. దరఖాస్తులు తేది 20.1.71 నాటికి లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను.

ఉద్యోగములకు కావలసిన అర్హతలు:

[1] ఎలక్ట్రికల్ పరికరములు పడుపుటకు తెలిసి యుండి, రెడియో మెకానిక్ కోర్సు నందు ఒకేసంవత్సరం ట్రెయినింగ్ సెంటర్‌యొక్క క్వాలిఫికేషన్ పొంది యుండుట ఈ ఉద్యోగమునకు కావలసిన అర్హతగా భావింపబడును. [2] ఎలక్ట్రానిక్ యిన్‌స్ట్రుమెంట్స్, ప్రొజెక్టరు మెక్రోఫోన్, ఎలెక్ట్రానిక్ టైమర్, ఎలక్ట్రికల్ యిన్‌స్ట్రుమెంట్స్ మీటర్లు రిపేర్లు మరియు మెయింటినెన్సు నందు 2 లేక 3 యేండ్ల అనుభవము గలిగి యుండవలెను.

ఈ ఉద్యోగము షెడ్యూల్డు కులము/తెగలకు చెందిన అభ్యర్థులకు కేటాయింపబడినది. కాని యీకులము/తెగలకు చెందిన అభ్యర్థులు లభించకున్న / రాకున్న యితరులూ భర్తీ రిజర్వు చేయబడనిదిగా భావింపబడును.

davp 685 (421)/70

చిట్ టెండరు నోటీసు

సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసు

పంచాయతీరాజ్ డిపార్టుమెంటు, ఏలూరు, (ప. గో. జిలా)

చిట్ టెండరు నోటీసు నెం. 6/70 M తేది 25—12—70

సీలువేయబడిన టెండర్లు నిర్ణయించబడిన ఫారములలో ఈ క్రింద నుదహరించిన పనికి సూపరింటెండింగ్ యింజనీరు (పంచాయితీ రాజ్) ఏలూరు వారిచే ది.12—1—71 సాయంత్రము 4—00 గంటల వరకు వారి ఆఫీసులో తీసుకొనబడును. అదే రోజున సాయంత్రము 4—15 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు ఎగ్జిక్యూటివ్ యింజనీరు (జిల్లా పరిషత్) కృష్ణాజిల్లా, చిలకలపూడివారిచే ది. 7—1—71 నుండి 11—1—71 వరకు ఆఫీసు పనిచేయు వేళలందు ఆ పనికి నిర్ణయించబడిన టెండరు ఫారము ఖరీదు (రెజిస్ట్రీ లేక స్టేట్ బ్యాంక్‌లోగాని చెల్లించిన చలానాను జతపరచిన దరఖాస్తు యిచ్చిన వారికి యివ్వబడును. టెండరు ఫారముల ఖరీదు కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండ్సుకున్నూ, సేల్సుటాక్సు 12—ఎ జనరల్ సేల్సుటాక్సు కున్నూ జమచేసి వేరు వేరు చలానాలను యివ్వవలెను.

ఏ ఒక్క టెండరు గాని నేక అన్ని టెండర్లుగాని ఏ కారణముమ్మీద తెలుప

ముఖ్యమైన వార్త



ఇప్పుడు వెంకు రు. 10/— వంతున పోరుం దాల చెల్లింపు పద్ధతిపై ప్రఖ్యాతి చెందిన 1971 మాడల్, వెదర్‌ప్రూఫ్, 4 బ్యాండ్ ట్రాన్సిస్టర్లు, రంగులవెలుగు గలది, చక్కని కాబినెట్‌తోసింగర్ మేజర్ కొనండి. 5 సం. గ్యారంటీ: తగ్గింపు ధర రు. 260మాత్రమే. కొనదలచినవారు తమ పూర్తి పేరు, అడ్రసు ఇంగ్లీష్‌లో వ్రాయండి.పార్సిల్‌లో పంపబడును

German Agencies ( ) Gandhi Nagar, Delhi-31.

సావనూర్ పోలీసు స్టేషనుపై దాడి

డి ఎస్. పి. ప్రభృతులకు రాళ్ళ దెబ్బలు: మైసూరులో ఆందోళన పరిస్థితి

హుబ్లీ, డిసెంబర్ 5: ధార్వార్ జిల్లాలోని సావనూర్ పోలీసుస్టేషనుపై నిన్న ప్రదర్శకుల గుంపు ఒకటి చుట్టు ముట్టింది. సావనూర్‌లో హుబ్లీ — అరిసికెరి స్పెషల్ రైలును నిలిపివేసి రాళ్ల వర్షం కురిపించి నందుకుగాను అరెస్టు కాబడిన 25 మందిని విడుదల చేయాలని ఈ గుంపు కోరినట్లు జిల్లాపోలీసు సూపరింటెండెంట్ గత రాత్రి తెలియజేశారు.

ఎస్. పి. జిల్లా మేజిస్ట్రేటు అదనపు రిజర్వ్ పోలీసు దళాలతో సావనూర్ తరలి వెళ్లి గుంపును తరిమివేశారు.

అంతకుముందే అక్కడకుచేరుకొన్నడి.ఎస్.పి. సావనూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు గుంపు విసిరిన రాళ్ళు తగిలి రక్తం స్రవించింది.

జిల్లా మెజిస్ట్రేటు శ్రీ అతిగ్గాండర్. పోలీసుసూపరింటెండెంట్ శ్రీ కార్తికేయన్‌లు గత రాత్రి పౌర్ణమి చర్యలకు దిగవలదని ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

పౌర్ణమి చర్యలు కొనసాగినట్లయితే వాటిని అణచివేయడానికి బలప్రయోగానికి దిగవలసివస్తుందని హెచ్చరించారు.

మైసూరు రాష్ట్రంలో గత ఆయిదు రోజులుగా ఆందోళనలు, ప్రదర్శనలు జరిగిన ప్రాంతాలలో మామూలు పరిస్థితి నెలకొంటున్నది. అంటే నిరసనలు, బంద్‌లు, రాళ్లు విసరడం వంటి సంఘటనలు కొద్దిగోట్లు కొనసాగుతున్నాయి.

సావనూర్‌లో 1500 మంది నిన్న మధ్యాహ్నం హుబ్లి—అరిసికెరి రైలును నిలిపి రాళ్లు విసిరారు. అద్దాలు బద్దలయ్యాయి రైలులో నిప్పు అంటించడానికి ఆందోళనకారులు పెట్రోలు తెచ్చారు. ఎస్ పి తన బలగంతోవచ్చి లాఠీఛార్జి జరిపి గుంపును తరిమివేశారు. ఈ సంఘటనలో 23 మందికి గాయాలు తగిలాయి. డి. ఎస్. పి. సహా 16 మంది పోలీసులకు రాళ్ళదెబ్బలు తగిలాయి.

మైసూరు నగరం [illegible] సుందర్యంగా నిర్జనంగా కనిపించింది. బసులు [illegible], దుకాణాలు, హోటళ్లు, వ్యాపార సంస్థలు మూసివేయబడినాయి. నగరంలో ప్రశాంతంగా ఒక ఉద్రేగింపు జరిగింది.

గడగ్‌లో ఆరెస్సెస్ కాబడిన కొద్దిమంది ఆందోళనకారులను జుడిషియల్ కస్టడీకి పంపించారు. రాయ్‌చూర్‌లో కూడా నిన్న బంద్ జరిగింది.

రాయ్‌చూర్‌వద్ద రైలుమార్గంపై ఫిష్ ప్లేట్లను తొలగిస్తున్న 13మందిని నిన్న అరెస్టు చేశారు.

6వ కాలం తిరుగుబాటు

పలుకుబడి అభించిందని ఇంకా తీవ్రతరమైన పోరాటాలకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని శ్రీ సుందరయ్య చెప్పారు.

వివిధ వర్గాల ప్రజలనూ—మధ్య తరగతి వారని, కర్షకులను, కార్మికులను, ఉపాధ్యాయులను ఇంకా ఇతరులను— సమీకరించి, ఈ రెండు రాష్ట్రాలలో, పెత్తందారీ వర్గాలతో పోరాటం సాగించి, ఈ వివిధ తరగతుల ప్రజలకు తమ పాత్ర చరిత్రాత్మక విజయాలు సమకూర్చి పెట్టిందన్నారు.

ఇప్పుడు బెంగాల్ కొత్త కాంగ్రెస్ గూండాలను, పోలీసు ఏజెంట్లను, నక్సలైట్లనేమిషతో మార్క్సిస్టులపైన ప్రయోగిస్తున్నారని, అటు కేరళలో భయోత్పాదకమైన పరిపాలన సాగుతోందని సుందరయ్య అన్నారు.

కొత్త కాంగ్రెసువలలో పడవద్దు: ప్రజాస్వామిక వామపక్షాలకు శ్రీ సుందరయ్య హెచ్చరిక

మద్రాసు, డిసెంబరు 25: సంస్థా కాంగ్రెస్—జనసంఘ — స్వతంత్ర పార్టీల కూటమి నెదుర్కొనాలన్న మిషతో కొత్త కాంగ్రెస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేయదలచిన ఎన్నిక పొత్తులు, ఒకవలవంటివని ప్రజాస్వామిక వామపక్షాలు ఆవలలో పడరాదని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య హెచ్చరించారు.

కొత్త కాంగ్రెస్, సంస్థా కాంగ్రెస్ ఈ రెండూ కూడా— మార్క్సిస్టులను నిర్మూలించి దేశంలో భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యవస్థనుకొనసాగించాలనే ప్రయత్నిస్తున్నాయని ఈ రెండింటి మధ్యభేదముఎత్తులలోమాత్రమే నని ఆయన అన్నారు. ఈ పరిస్థితిలో ప్రజాస్వామిక వామపక్షాలు తమలో తాము ఏకమై తేనే ప్రజాస్వామ్యం ముందుకు పోగలదని శ్రీ సుందరయ్య నలహా ఇచ్చారు.

ఇక్కడ ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, స్వతంత్రాంగము,న్యాయపరిపాలనా వ్యవస్థ, వీటిని గురించి ప్రజలకు తెలిసేట్లు చెప్పాలన్నారు. ప్రజల అభ్యుదయానికి అధికారుల వ్యవస్థ, కేంద్ర ప్రభుత్వం సతిబంధకాలుగా వున్నవని అన్నారు. మార్క్సిస్టులు పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్ర సంఘటన ప్రభుత్వాలలో ఉన్నప్పుడు, ఈ యదార్థాలపై రుజువు చేయడానికి ప్రయత్నించారని, కేంద్ర ప్రభుత్వంతో పోరాటంలో రాష్ట్ర మంత్రిత్వ శాఖలను కూడా వినియోగించుకున్నారని ఫలితంగా ఈనాడు ఈ రెండు రాష్ట్రాల లోనూ ప్రజలలో మార్క్సిస్టులకు ఎక్కువ

(మిగిలిన 3 వ కాలంలో

ఆకాశవాణి

ఆదివారం, డిసెంబర్ 7

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ:—6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15సంగీతశిక్షణ 7.30వాద్యగోష్ఠి 7.40 సూక్తిముక్తావళి 7.50 స్తుతిమాల 8.30 చిత్రసీమ 9.00 కె. పుష్ప.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 నాటిక

సా:—5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.15 వ్యవసాయం 7.30 సంగీతోత్సవం 8.30 చిత్రసీమ8.45 గ్రాంథం 9.15 ఈ మానవుపాట 9.20వ్యక్తి సాంఘిక బాధ్యత 9.30సంగీతోత్సవం12.00 జనగణమన.

వారంగల్

ఉ:—6.30 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 ఫిల్మ్‌సంగీతం 7.45 కర్ణాటక సంగీతం 8.00 ఫిల్మ్‌సంగీతం 8.30 నాటిక 9.00 ఖయాల్.

మ:—2.00 చిత్రవట్‌సే 2.20 సుగం సంగీత్ 2.55 విరామసంగీతం

రా:—5.30 యువభారతి 6.00 ప్రాంతీయ సంగీతం 6.45 పాశ్చాత్యసంగీతం 7.45 ఫిల్మ్‌సంగీతం 8.15 సర్గం 8.30 ఖయాల్ 9.00 చిత్రవట్‌సే 10.35 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాంచజనులు 7.15 సంగీత శిక్షణ 7.30 లయ విన్యాసం 8.30 బొమ్మరిల్లు

మ:—11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 వసిడివంటలు 2.01 ఆకెళ్ళ ప్రభాకర మూర్తి 3.00 డైమండ్‌రింగ్.

సా:—5.30 వయోలిన్ 5.55 స్థానిక ప్రకటనలు 6.15 క్రీస్తుకథ 6.30 క్రీస్తు కథ 7.15 వంటసీమలు 7.45 యువభారతి 8.15 నాటిక 9.15 లలితసంగీతం 9.30 సంగీతోత్సవం 10.35 జనగణమన.

కడప

(416.7 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.45 వంగీతామృతం 7.30 మయూరం ఎస్. రాజం 8.45 చిత్రతరంగిణి 9.15 చిత్తరభరంగం 9.30 ఆర్.కోమలవల్లి 10.00 వీణ10.30 హిందూస్థానీ సంగీతం.

మ:—12.00 ఆర్. కోమలవల్లి 12.30 సూర్యకాంతి 1.00 వీణ 1.30 చిత్రగానం 2.10 పాపులర్ 3.00 చిత్రగానం 4.30 సంగీతోత్సవం.

సా:—5.30 కార్మికుల కార్యక్రమము 6.15 సంగీతోత్సవం 8.00 చిత్రగానం 8.30 మెల్లిస్సై 8.40 విలపం నిజముం 9.30 సంగీతోత్సవం 12.00 జనగణమన.

ఐదేళ్ళలో 30 లక్షల మందికి ఉద్యోగాలు

బ్యాంకులు ఋణ సౌకర్యాలు కల్పిస్తే సాధ్యమని రిజర్వుబ్యాంకు సంఘం భావం

బొంబాయి, డిసెంబర్ 25: నిరుద్యోగుల సమస్యనిచ్చే ఆర్థిక పథకాలలో సంవత్సరానికి యాభై చొప్పున ప్రతి బ్యాంకు అమోదించి తోడ్పడ గలిగితే వచ్చే ఆయిదు సంవత్సరాలలో 30 లక్షల మందికి వాణిజ్య బ్యాంకులు ఉద్యోగావకాశాలు కల్పించగలవని రిజర్వు బ్యాంకు నియమించిన ప్రత్యేక సంఘం భావిస్తున్నది.

ఉద్యోగావకాశాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు మంజూరు చేయగల ప్రత్యేక ఋణ సహాయ పథకాలను పరీక్షచేయవలసిందిగా 1970 అక్టోబరులో రిజర్వు బ్యాంకు యీ సంఘాన్ని నియమించింది. ఈ సంఘం సమర్పించిన నివేదికను నిన్న ప్రచురించారు.

బ్యాంకుల ఋణా విధానంలో అసమగ్రతలు, బ్యాంకుల వ్యవస్థలలో లోపాలు, నిర్వహణ లోపాలు, ఈ నివేదికలో పరిశీలించి పైత్రిదారులకు స్వయంగా ఉపాధి నెకూర్చు ఇవేవారికి ఋణాలు ఇవ్వడంపై కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించారు.

కుటీర పరిశ్రమలకు, గృహపరిశ్రమలకు విస్తృతంగా ఋణాలు యివ్వాలని ఈ సంఘం సిఫార్సు చేసింది.

స్వయంగా ఉపాధి కల్పించుకున్నవారికి అవసరమైన సహాయం చేయటానికి, వారి పథకాలను గురించి మంచి చెడులను తెలుపటానికీ, ముడి పదార్థాలవంటి వాటి విషయంలో పలు చోట్ల యివ్వటానికీ మార్కెటు, నిర్వహణ, కార్మిక సమస్యలు మొదలైన అంశాలపై సలహాలు యివ్వడానికి వివిధ సంఘాలను ఏజెన్సీలను నెలకొల్పాలని గూడా యీ సంఘం సిఫార్సు చేసింది.

కొన్ని అభివృద్ధి చెందిన దేశాలలో పలు పరికరాలను అద్దెకు యిచ్చే పద్ధతిని మన దేశంలోగూడా అమలు జరపాలని యీ సంఘం సూచించింది.

ఇంతవరకు బ్యాంకులు చిన్న పరిశ్రమలకు వ్యాపారస్తులకుమాత్రమే ఋణసహాయంచేస్తున్నాయి. రవాణాదారులు సాంకేతికనిపుణులవంటి స్వయం ఉపాధికల్పనదారులకు బ్యాంకులు సహాయం చేయటం లేదు. గృహ, కుటీర పరిశ్రమలకు బ్యాంకులు చేసిన పరిమితమైన సహాయం గూడ దేశంలోని అన్ని ప్రాంతాలకు సక్రమంగా సంపిణీ కాలేదు అని యీ సంఘం పేర్కొన్నది.

బ్యాంకులు యిచ్చిన ప్రత్యేక సహాయం ఆకౌంట్ల సంఖ్య 1969 జూన్‌లో 104973 కాగా యిది 1970 ఆగస్టుకు 303571 కి పెరిగింది. ఈ కాలంలో మంజూరు చేసిన సహాయం మొత్తం 278 కోట్లనుంచి 478 కోట్లకు పెరిగింది అని నివేదికలో పేర్కొన్నారు.

అందరి ఆదరాభిమానములతో క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తూంది!
ఆసియాలో కెల్లా బ్రహ్మాండమైన సర్కస్

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

విశాఖపట్టణం-మహారాణిపేటలో ఫోను నెం 5241)



నేడు 3 ఆటలు
మ. 2—45,
సా: 6—00
రా:9—15గంటకు

27 ఆదివారం
కూడా 3 ఆటలు

సంభ్రమాశ్చర్యం కలుగజేయు కొన్ని ముఖ్య ఆకర్షణలు

* ఎరీనాలో ఒకేసమయములో 18 సింహాలు, పులులుచేతచేయించబడుఅనేకవిన్యాసములు
* పీకటిలో ట్రపీజుపై క్రాస్‌ప్లయింగ్ * హరిజంటల్ 7 బార్‌ల ఫీట్లు
* అంతర్జాతీయ పోటీలో మిస్టర్ యూనివర్స్ బిరుదు పొందిన శ్రీ మనోహర్ బక్‌చే వెయిట్‌లిఫ్టింగ్, కండరముల ప్రదర్శన
* అందాలు చిందే ఒరియంటల్ సుందరీమణుల సైకిల్ ఫీట్లు.
* ఎముకలే లేవనిపించేట్లు ప్లాస్టిక్ బాలిక ఫీట్లు
* ఊగే ట్రపీజుపై చాలా ఎత్తులో గుర్రం మహమ్మద్ శిరస్సును బ్యాలెన్స్ చేస్తూ చేసే ఫీట్లు
* తొలిసారిగా ఒక యువతిచే జీపు జంపు * ఏనుగు సైకిల్ తొక్కుట మొ.

ప్రవేశ రుసుం: స్పెషల్‌క్లాసు రు. 4/—, 1వ క్లాసు రు. 3/—, 2వక్లాసు రు. 2/— గ్యాలరీ 1/—, 3 సం.ల నుండి 10సం. లోపు పిల్లలకు: స్పెషల్‌క్లాసు రు. 2/—, 1వక్లాసు రు.1—50, 2వక్లాసు రు.1/— గ్యాలరీరు. 60

స్పెషల్, 1వ క్లాసులకు అన్నిలోజాలలోనూ ఉ. 8 నుండి 11—30 గం. వరకు అడ్వాన్సు బుకింగ్ కలదు.

SUVARNA

టెండరు

ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయోపకరణాల ఉత్పత్తిదారులకు, దిగుమతి చెయ్యబడిన హైకార్బన్ స్టీల్ స్ప్లయిన్ డిస్కులు 18" నుంచి 28" సైజుల అమ్మకానికి లభించును. స్టాకు బాపట్లలోని మా బ్రాంచి ఆఫీసులో వున్నది. కొనదలచిన వారు ఆఫీసు పనిచేసే ఏ రోజునన్నైనా ఆఫీసు వేళలలో సరుకును తనిఖీ చేసుకొని తమకు కావలసిన డిస్కులు ప్రతి సైజుకు విడివిడిగా రేట్లు 31—12—70 తేదీ సాయంత్రం 5 గంటలలోపుగా తెలియజేయవలెను.

సేల్స్ ఆఫీసర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్,
10—2—3 పి. ఎస్. గార్డ్స్, హైదరాబాద్—4.

తలనొప్పా? ఘా?

శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు

చప్పున, చల్లగా మీ బాధని పోగొడ్తాయి



శాలోఫెన్
ఉన్నచోట బాధ ఉండదు

శాలోఫెన్ మాత్రలు జప్పున చిరిగినా దొరుకుతున్నాయి.
తలనొప్పి, పంటినొప్పి, జ్వరలక్షణాలు,
కండరాలనొప్పి-వీటికి శాలోఫెన్ వాడిచూడండి.
శాలోఫెన్ మాత్రలు పెద్దవి, గుణంలోహాయి నొప్పని.
శాలోఫెన్ మాత్రల తయారుకి వాడబడే ఉత్తమ కాపరిత్తి ప్రమాణాల ప్రపంచమంతటా దాక్టరు సిఫారసు జేసేవే.

జస్ అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారీపై ఆని గుర్తు ఉంచుకోండి.
అమృతాంజన్ లిమిటెడ్
హైదరాబాద్—4



ఒక్క బిళ్ల వాడితే చాలు-గొంతు నొప్పి, దగ్గు తగ్గటానికి విక్స్
దగ్గు బిళ్లలు ఎంత బాగా పని చేస్తాయో మీకే అర్థ మవుతుంది. ఆశ్చర్యం లేదు. ఎందుచేత నంటే, ప్రతి విక్స్ బిళ్లలోనూ గొంతుకు ఉపశమనం కలిగించే విక్స్ వేపొరబ్ లోని ఆరు ఔషధాలున్నాయి. మీ గొంతు నొప్పి, దగ్గులకు అవి వెంటనే ఉపశమనం కలిగిస్తాయి.

విక్స్ వాడండి-ఇప్పుడు, వెంట వుంచుకొనేందుకు వీలుగా 4 బిళ్లల తగరం పట్టీల్లో వస్తున్నాయి



త్వరగా ఉపశమనం కలిగించే దగ్గు బిళ్ల

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226

మేము ఇంకా మాత్రమున్నా కేవలం ధనకోటయై వుండము!

మేము ధనాగారమై వుండిన రోజులు గతించినవి. ఈ నాడు మేము సాంఘీకార్థిక వ్యవస్థయై వున్నాము. మన జనకోటికి ఆర్థిక స్వాతంత్ర్య జాతీయ గమ్యస్థానమును సాధించుటలో మా పాత్రను నిర్వహింప దృఢనిశ్చయులమై వున్నాము.

ధన వ్యవహారములే గాక ఇంకా అనేక కార్యములను మేము నిర్వర్తించుచున్నాము. మంచి సుఖజీవనం నిమిత్తం ప్రజల ఆకాంక్షలకు యత్నములకు సహకారమును విస్తరింప జేయుచూ 900 లకు పైగా నున్న మా బ్రాంచీలు వ్యవహరించుచున్నవి. మా ఉద్యోగులు ప్రజల వాంఛలను అగత్యతలను తెలుసుకొనుచూ, అవగాహన చేసికొనుచూ, వారికి సలహాలనిచ్చుచూ, తోడ్పడుచూ ప్రజలతో కలిసి మెలిసి సంచరించుచున్నారు. పొలములందును నూతనంగా ప్రారంభించబడిన మా కర్మాగారములందును మేము శ్రమించుచున్నాము. అమూల్యమైన విదేశ మారకమును సంపాదించే నిమిత్తం భారత ఉత్పత్తులు ఎగుమతికై ఓడల కెక్కించే రేవుల వద్దను మేము పనిచేయుచున్నాము. భారత దేశం విదేశాలపై నాధారపడి యుండకుండా కేవలం సంరక్షించే టటువంటి ఉన్నత విద్యాభ్యాసమును, సాంకేతిక నైపుణ్యతను అలవర్చుకొనుటకు ప్రోత్సహించుచున్నాము. ఈ వివిధ రంగము లన్నిటిలోను ధనమే సర్వ సాధ్యనీయము కాదని మేమెరుగుదుము. ఇదియే — ఆలోచనయందును, ఊహయందును సెంట్రల్‌ను వ్యత్యాసముగల ప్రత్యేక బ్యాంకుగా నొనరించుటకు కారణం.

ఈ దేశాభ్యుదయ కార్యకలాపంలో సెంట్రల్ యందు మాలో పాల్గొనండి.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హెడ్ ఆఫీస్: మహాత్మ గాంధి రోడ్, బొంబాయి-1 □ ఎన్. రామానందరావు-కస్టోడియన్
ప్రజల వద్దకు స్థలాంతరములకు చేరుచుండే బ్యాంక్

PNB-CBI-16-70 TL